AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 177 | గురువారం 22, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# కెసిఆర్ హయాంలోనే
# జలదోపిడి

2లో

- పాలమూరుకు కేసీఆర్ చేసిందేమీ లేదు
- మరి కొద్ది రోజుల్లో రెండు గ్యారంటీలు అమలు
- ఎంపి అభ్యర్థిగా వంశీచందర్‌రెడ్డి ప్రకటన
- రాబోయే ఎన్నికల్లో 14 ఎంపి సీట్లను గెలిపించాలి
- కోస్గీ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



ఉమ్మడి పాలమూరు జిల్లాకు మాజీ సీఎం కేసీఆర్ చేసిందేమీ లేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ హయా ంలోనే జల దోపిడీ ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. బుధవారం కోస్గీ సభలో ఆయన మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని ప్రకటించారు. ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డిని ప్రకటించిన అనంతరం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఒక్క ప్రాజెక్టు గానీ, పరిశ్రమగానీ రాలేదన్నారు. అలాంటి పార్టీకి వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు.





## ఆ కారణంతోనే సీఎం రేవంత్ మళ్లీ కొత్త ఎత్తిపోతలకు శ్రీకారం

వార్త 2లో



## మోడీని ఇక్కడ తిడతారు.. అక్కడ కాళ్లు పట్టుకుంటారు..

వార్త 2లో



# కాంగ్రెస్ చరిత్ర తెరమరుగు కాక తప్పదు..

### ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

నిర్మల్, అక్షిత ప్రతినిధి :

రాంజీగోండు స్మారక ప్రాంతాన్ని ఒక వర్గం వారి సమాధుల కోసం ప్రభుత్వం కేటాయించడం సిగ్గు చేటంటూ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లా కేంద్రంలోని వెయ్యి ఉరుల మర్రి వద్ద బండి మీడియాతో మాట్లాడుతూ.. ఒక వర్గం ఓట్ల కోసం ఆదివాసీల చరిత్రను తెరమరుగు చేసే కుట్ర బీఆర్ఎస్ చేసిందని.. చరిత్రను తెరమరగు చేయాలనుకున్న బీఆర్ఎస్ సర్కార్‌నే ప్రజలు కనుమరుగు చేశారన్నారు. వెయ్యి ఉరుల మర్రి స్మారక ప్రాంతాన్ని మరో చోటుకు మార్చాలనుకోవడం దుర్మార్గమని మండి పడ్డారు. ఎక్కడ మర్రి ఉందో అక్కడే రాంజీ స్ఫూర్తి కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే ఏడాది నాటికి ఈ ప్రాంతాన్ని రాంజీగోండు స్ఫూర్తి కేంద్రంగా మారుస్తామని తెలిపారు.



# జనసంద్రంగా జాతర

2లో



## అదనపు చార్జీలు వసూలు చేయట్లే.. మేడారంకు బస్సులపై ఆర్టీసీ ఎండీ

వార్త 2లో

# ఎమ్మెల్సీ కవితకు మరోసారి సీబీఐ నోటీసులు



హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 28న విచారణకు హాజరుకావా లంటూ ఆ నోటీసుల్లో సీబీఐ పేర్కొంది. గతంలోని కవిత నుంచి వాంగ్మూలం రికార్డు చేయగా.. తాజాగా మరోసారి నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసుపై ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నేతలు పలువురు ఇప్పటికే జైలు శిక్ష అనుభవిస్తున్నారు.



# ఒక్క రోజూ సెలవు లేకుండా పని చేసిన ప్రధాని

- ఏప్రిల్‌లో లోక్‌సభ ఎన్నికలు వచ్చే అవకాశం
- ఒక్క రోజు సెక్రెటేరియెట్ రాని వ్యక్తి కెసిఆర్
- సర్జికల్‌స్ట్రైక్ ఘనత బిజెపిదే
- కుటుంబపాలన చేసే కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

వార్త 2లో



## మేడారం జాతరపై ప్రధాని ట్వీట్

వార్త 2లో

## మీరు నాకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ అదే..



వార్త 2లో

## మేడారం మహా జాతర తీరు మారిందన్న మంత్రి సీతక్క



వార్త 2లో



## ప్రతి గ్రామానికి విద్య, వైద్య సౌకర్యాలు కల్పించే బాధ్యత నాది

వార్త 2లో

# ఆ కారణంతోనే సీఎం రేవంత్ మళ్లీ కొత్త ఎత్తిపోతలకు శ్రీకారం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కృష్ణా తుంగభద్ర నదులే మహబూబ్‌నగర్ జిల్లాకు జీవనాధారమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 360 రోజులు నీటిని ఉపయోగిం చుకునేలా కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తలపెట్టారన్నారు. కొడంగల్, నారాయణ పేటకు నీరు ఇవ్వడానికి పాలమూరు నుంచి రెండు కెనాల్స్‌ను ప్రతిపాదించారని తెలిపారు. ప్రస్తుతం పాలమూరు రంగారెడ్డిలో కేవలం 7 నుంచి 10 శాతం పనులు మాత్రమే పెం డింగ్లో ఉన్నాయన్నారు. ఆ పనులు పూర్తిచేస్తే కొడంగల్, నారాయణ పేటకు గ్రావిటీ ద్వారా నీరు అందిచవచ్చని చెప్పుకొచ్చారు. ఆ రెండు కెనాల్స్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు.

# ఒక్క రోజూ సెలవు లేకుండా పని చేసిన ప్రధాని

### ఏప్రిల్‌లో లోక్‌సభ ఎన్నికలు వచ్చే అవకాశం
### ఒక్క రోజు సెక్రెటేరియెట్ రాని వ్యక్తి కెసిఆర్
### సర్జికల్‌స్ట్రైక్ ఘనత బిజెపిదే
### కుటుంబపాలన చేసే కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దు
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

**మహబూబ్‌నగర్,అక్షిత ప్రతినిధి :**

ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల కోసం గడిచిన 10 ఏళ్లలో ఒక్కరోజూ సెలవు పెట్టకుండా పని చేశారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రలో జరిగిన బీజేపీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "ఏప్రిల్‌లో లోక్ సభ ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. గత పదేళ్లలో కొనసాగిన అవినీతిరహిత పాలన కావాలా, కాంగ్రెస్ అవినీతి పాలన కావాలా అనేది తేల్చే ఎన్నికలివి. తొమ్మిదన్నరేళ్లలో ఒక్క సెలవు తీసుకోకుండా మోదీ పని చేస్తే.. ఒక్క రోజూ సెక్రటేరియట్ రాకుండా పని చేసిన వ్యక్తి మాజీ సీఎం కేసీఆర్. కలగానే మిగిలిపోయిన అయోధ్య రామమందిర నిర్మాణాన్ని చేపట్టి మోదీ చరిత్రలో నిలిచారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక 9 ఏళ్లల్లో దేశంలో ఒక్క చోటా అల్లర్లు జరగలేదు. సర్జికల్ స్ట్రైక్ చేయించి పాకిస్థాన్ భూభాగంలో ఉన్న ఉగ్రవాదులను చంపిన చరిత్ర మోదీది. అలా పాకిస్థాన్‌ని ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబెట్టగలిగారు. కుటుంబ పాలన చేసే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓట్లు వేయొద్దు. దేవరకద్రలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేయించే బాధ్యత నాది" అని కిషన్ రెడ్డి అన్నారు.

# మోడీని ఇక్కడ తిడతారు.. అక్కడ కాళ్లు పట్టుకుంటారు..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ పర్యటన విజయవంతం అయిందని... తెలంగాణ రాష్ట్రంలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) కు నిధులు కేటాయిస్తానని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు రోడ్ల భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆర్ఆర్ఆర్ పూర్తి అయితే హైదరాబాద్‌తో పాటు తెలంగాణ 50 శాతం కవర్ అవుతుందని.. హైదరాబాద్ రూపురేఖ లు మారిపోతాయిని అన్నారు. రైల్వే ప్రాజెక్టుకు కూడా హామీ ఇచ్చారని.. ఇక పనులు మొదలవుతాయని తెలిపారు. నల్గొండ రింగ్ రోడ్డుకు రూ.700కోట్లు ఇస్తామని అన్నారని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు మోడీని ఇక్కడ తిడతారు అక్కడ కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు.

# అదనపు చార్జీలు వసూలు చేయట్లే.. మేడారంకు బస్సులపై ఆర్టీసీ ఎండీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమక్క – సారక్క జాతర (బుధవారం) నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. మేడారం జాతరకు టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఈ విషయంపై టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ.. మేడారం జాతరకు ఆర్టీసీ 6000 ప్రత్యేక బస్సులు నడుపుతోందన్నారు. మేడారం జాతరలో 51 బేస్ పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చేటువంటి అవకాశం ఉందన్నారు. ఇందు కోసం ఈ జిల్లాల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చేటువంటి అవకాశం ఉన్న నేపథ్యంలో హనుమకొండ జిల్లా కాజీపేట నుంచి కూడా బస్సులను ఆపరేట్ చేస్తున్నట్లు చెప్పారు. మేడారం జాతరకు మహాలక్ష్మి స్కీమ్ అమల్లో ఉంటుందన్నారు. ఈనెల 18 నుంచి 25 వరకు ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించామని... ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయట్లేదని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు.

# మేడారం జాతరపై ప్రధాని ట్వీట్

**మేడారం,అక్షిత ప్రతినిధి :**

మేడారం జాతర ప్రారంభం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. మేడారం జాతర గిరిజనుల అతిపెద్ద పండుగలలో ఒకటని పేర్కొన్నారు. భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక ఇదని మోదీ తెలిపారు. మనం సమ్మక్క–సారక్కలకు ప్రణమిల్లుదామన్నారు. వారు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని.. పరాక్రమాన్ని గుర్తుచేసుకుందామని ప్రధాని ఎక్స్ వేదికగా వెల్లడించారు. మేడారం మహాజాతర నేటి నుంచి ప్రారంభమైంది. మహా జాతరలో ఈరోజు తొలిఘట్టం ఆవిష్కృతం కానుంది. కన్నెపల్లి నుంచి మేడారం గద్దెలపైకి సారలమ్మ రానుంది. ఆదివాసి సంప్రదా యంలో పూజలు చేసి కన్నెపల్లి నుంచి అమ్మవారిని తరలిస్తారు. ఈఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు మేడారంకు పోటెత్తారు. వన దేవతల్లో ఒకరైన సారలమ్మ బుధవారం మేడారం గద్దె మీదకు రానుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు కూడా గద్దె మీదకొస్తారు. సారలమ్మ మేడారానికి వేంచేయడంతోనే నాలుగురోజుల మహాజాత రకు తెరలేవనుంది. ఈ మేరకు బుధవారం తెల్లవారుజాము నుంచే సారలమ్మ కొలువైన కన్నెపల్లిలో కార్యక్రమాలు మొదలవుతాయి.

# ప్రతి గ్రామానికి విద్య, వైద్య సౌకర్యాలు కల్పించే బాధ్యత నాది

**ఖమ్మం,అక్షిత ప్రతినిధి :**

అరాచకం, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగుర్తి ఆత్మీయ సమావేశంలో తుమ్మల మాట్లాడుతూ... ప్రలోభాలకు గురి చేసినా.. బెదిరించినా తన గెలుపునకు కృషి చేసిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. గతంలో ప్రతిపక్ష పార్టీలు, అధికార పార్టీ నేతలు కలిసి ప్రజాస్వామ్యంగా పనిచేసే వారని తుమ్మల తెలిపారు.

# కెసిఆర్ హయాంలోనే జలదోపిడి



### పాలమూరుకు కేసీఆర్ చేసిందేమీ లేదు
### మరి కొద్ది రోజుల్లో రెండు గ్యారంటీలు అమలు
### ఎంపి అభ్యర్థిగా వంశీచందర్‌రెడ్డి ప్రకటన
### రాబోయే ఎన్నికల్లో 14 ఎంపి సీట్లను గెలిపించాలి
### కోస్గీ సభలో సిఎం రేవంత్‌రెడ్డి

**మహబూబ్‌నగర్,**

ఉమ్మడి పాలమూరు జిల్లాకు మాజీ సీఎం కేసీఆర్ చేసిందేమీ లేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ హయా ంలోనే జల దోపిడీ ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. బుధవారం కోస్గీ సభలో ఆయన మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని ప్రకటించారు. ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డిని ప్రకటించిన అనంతరం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఒక్క ప్రాజెక్టు గానీ, పరిశ్రమగానీ రాలేదన్నారు. అలాంటి పార్టీకి వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. జిల్లాలో ఒక్క ఎకరానికి కేసీఆర్ నీళ్లివ్వలేదని.. ప్రజలకు క్షమాపణ చెప్పే ఓట్లడగా లన్నారు. మరికొద్ది రోజుల్లో రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గ్యారంటీ హామీలను అమలు చేయబోతున్నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో 14 ఎంపీ సీట్లను గెలిపించాలని ప్రజలను కోరారు.

# సున్నా వడ్డీ రుణాలు పునరుద్దరిస్తాం : సీఎం రేవంత్ రెడ్డి

మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తామని.. స్వయం సహాయక సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు పునరుద్దరిస్తామని చెప్పారు. ఐకేపీ, మహిళా సంఘాల ద్వారా పంటల కొనుగోళ్లు చేస్తామని తెలిపారు. సీఎం హెూదాలో తొలిసారి కొడంగల్ లో పర్యటించిన సీఎం.. కోస్గిలో రూ.4,369 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేపట్టారు. . నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్.. అనంతరం మెడికల్, నర్సింగ్, డిగ్రీ, ఇంటర్ కాలేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, స్పీకర్ ప్రసాద్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ - ఎస్పీ పొత్తు వెనుక ప్రియాంక హస్తం..!

సయోధ్య కుదిరింది. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా కీలకపాత్ర పోషించినట్లు తెలిసింది. అయితే జోడో న్యాయ యాత్రలో ఉన్న రాహుల్ గాంధీతో ప్రియాంక పలు దఫాలుగా చర్చించారు. అనంతరం ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌తో చర్చలు జరిపి పొత్తు వ్యవహారంతో పాటు సీట్ల పంపకాన్ని ఆమె కొలిక్కి తీసుకొచ్చారు. 80 లోక్‌సభ స్థానాలు ఉన్న యూపీలో 17 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేయబోతోంది. అయితే మొర్దాబాద్ ఎంపీ సీటు కావాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. కానీ అందుకు ఎస్పీ అంగీకరించలేదు. మొర్దాబాద్ సీటు కేటాయించని పక్షంలో సీతాపూర్, శ్రవస్తి, వారణాసి స్థానాలు తమకు ఇవ్వాలని కాంగ్రెస్ కోరడంతో చర్చలు ముందుకు సాగాయి. మొత్తానికి ఎస్పీ అంగీకరించడంతో కాంగ్రెస్‌తో పొత్తు కుదిరింది. అమేథి, రాయ్ బరేలి,



**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

ఏప్రిల్, మే నెలల్లో జరగబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆయా పార్టీల మధ్య పొత్తులు పొడుస్తున్న సంగతి తెలిసిందే. అయితే కాంగ్రెస్ – సమాజ్‌వాది పార్టీ పొత్తుపై గత కొద్ది రోజుల నుంచి నీలినీడలు కమ్ముకున్న విషయం విదితమే. ఎట్టకేలకు సీట్ల సర్దుబాటు విషయంలో ఇరు పార్టీల మధ్య ప్రయాగ్‌రాజ్, వారణాసి, మహారాజ్‌గంజ్, డియోరియా, బాన్స్‌గావ్, సీతాపూర్, అమ్రోహా, బులంద్‌షర్, ఘజియాబాద్, కాన్పూర్, ఝాన్సీ, బారాబంకీ, ఫతేపూర్ సిక్రీ, షాహారన్‌పూర్, మథుర నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పోటీ చేయనుంది. త్వరలోనే ఎస్పీ – కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసిన పొత్తులపై ప్రకటన చేయనున్నారు.

# కాలువలో పడిపోయిన కారు.. ఆరుగురు దుర్మరణం

**అక్షిత ప్రతినిధి**

ఉత్తరాఖండ్‌లోని తెహ్రీలో బుధవారం ఘోర ప్రమాదం చోటు చేసుకున్నది. ఉత్తరకాశి జిల్లా మోరీ ప్రాంతం నుంచి డెహ్రాడూన్ వెళు న్న కారు తెహ్రీలోని నైన్‌బాగ్ యమునా వంతెన సమీపంలోని కాలువలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయాన్ని నైన్‌బాగ్ తహసీల్దార్ రాజేంద్ర ప్రసాద్ మామంగ్రై ధ్రువీకరించారు. మంగళవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకున్నది. ప్రమాదం జరిగిన సమయంలో ఆరుగురు వ్యక్తులు ఉండగా.. అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు గాయపడగా చికిత్స నిమిత్తం డెహ్రాడూన్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను కాలువలో నుంచి బయటకు తీసి పోస్టుమార్టానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మీరు నాకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ అదే..

**సిద్దిపేట,అక్షిత ప్రతినిధి :**

రూ.50లక్షల సీఎస్ఆర్ నిధులతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నాం. రాబోయే కాలం మొత్తం కంప్యూటర్ యుగమే కావున విద్యార్థులు వీటిని వినియోగించుకోవాలని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్‌లో బుధవారం కంప్యూటర్ ల్యాబ్‌ని ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పాఠశాల దినదిన అభివృద్ధి జరుగుతుం దన్నారు. గతంలో వర్షం వస్తే పెచ్చులు ఉడుతాయని భయంతో ఈ బడిని బంద్ చేసేవారు. కానీ, నేడు కార్పొరేట్ స్కూల్‌ని తలదన్నేలా ఉందన్నారున. త్వరలోనే ఈ పాఠశాలకు ఇన్‌స్ట్రకర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం జీవన విధానంలో భాగమైందని చెప్పారు. జిల్లాలో ఎక్కువ మంది ఆడపిల్లలు చదివే పాఠశాల ఇది . ఈసారి పదో తరగతిలో వందశాతం ఫలితా లు సాధించాలన్నారు. మీరు నాకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ పదికి పది మార్కులు సాధించడమేనని చెప్పారు. అలాగే నీటిని వృథా చేయవద్దు, అవసరం మేరకే వాడుకోవాలని సూచించారు.

# జనసంద్రంగా జాతర









**మేడారం,అక్షిత ప్రతినిధి :**

మేడారం జాతరకు వచ్చిన భక్తులతో బుధవారం జంపన్న వాగు జన సంద్రమైంది. మేడారం వన దేవతల దర్శనంకు వచ్చిన భక్తులు మొదట జంపన్నవాగు వద్దకు చేరుకుని అక్కడ పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం తల్లుల గద్దెలను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటారు. బుధవారం మేడారం జాతరకు వచ్చిన భక్తులతో జంపన్నవాగుకు ఇరువైపులా కిక్కిరిసిపో యింది. జంపన్న వాగులో పుష్కలంగా నీరు ఉండడంతో కొంతమంది భక్తులు జంపన్నవాగులో, మరి కొంతమంది భక్తులు జంపన్న వాగు వద్ద ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ వద్ద భక్తులు స్నానాలు ఆచరించారు. ఇసుక వేస్తే రాలనంత భక్త జనంతో జంపన్నవాగు ప్రాంతం సందడిగా మారింది.

# మేడారం మహా జాతర తీరు మారిందన్న మంత్రి సీతక్క

**మేడారం, అక్షిత ప్రతినిధి :**

మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని మంత్రి సీతక్క తెలిపా రు. బుధవారం మాట్లాడుతూ.. ఎద్దుల బండ్ల నుంచి హెలి కాప్టర్ వినియోగించే వరకు జాతర తీరు మారిందన్నారు. సమ్మక్క, సారలమ్మ పూజలు రహస్యంగా జరుగుతా యన్నా రు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు విఘాతం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక తొలిసారి జాతరకు వస్తున్నారని తెలిపారు. మేడారంలో శాశ్వత ప్రాతిపదికన పనులు చేయాలని సీఎంను కోరతానని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# పోలీస్ కొలువు సాధించినందుకు గర్వపడాలి- వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా







**వరంగల్, అక్షిత బ్యూరో:**

పోలీస్ కొలువు సాధించినందుకు మనమందరం గర్వపడాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. మడికొండలోని సిటి పోలీస్ శిక్షణా కేంద్రంలో నేటి ప్రారంభంకానున్న స్టయిఫండరీ ట్రైనీ కానిస్టేబుళ్ళ(సివిల్) శిక్షణా తరగతులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ర%ఖ% బుధవారం ప్రారంభించారు. పోలీస్ కానిస్టేబుళ్ళ నియామాకాల్లో భాగంగా ఇటీవల ఎంపికైన ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లను ప్రాథమిక పోలీస్ శిక్షణ నిమిత్తం రాష్ట్రంలోని వివిధ పోలీస్ శిక్షణా కేంద్రాలకు కేటాయించడం జరిగింది. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన 201 మంది ట్రైనీ కానిస్టేబుళ్ళు ఈ కేంద్రంలో శిక్షణ పోందనున్నారు. ఈ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధి పాల్గోని జ్యోతి ప్రజ్వల చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ నూతన ట్రైనీ కానిస్టేబుళ్ళతో ఉద్యేశిస్తూ మాట్లాడుతూ వేల మంది అభ్యర్థులతో పోటీపడి తుదకు ట్రైనీ కానిస్టేబుళ్లుగా ఎంపికై శిక్షణ కోసం వరంగల్ కమిషనరేట్ పోలీస్ శిక్షణా కేంద్రానికి తరలి వచ్చిన ట్రైనీ కానిస్టేబుళ్ళ ముందుగా అభినందనలు తెలిపిన పోలీస్ కమిషనర్ తోమ్మిది నెలల పాటు కోనసాగే ఈ శిక్షణలో ట్రైనీ కానిస్టేబుళ్ళు క్రమశిక్షణతో వ్యహరిస్తూ శిక్షణ సమయంలో శిక్షకుడు తెలిపే అంశాలపై పట్టు సాధించాలని, సమాజంలో ప్రజల హక్కులను, చట్టాలను పరిరక్షించే బాధ్యత మీ భుజస్కందాలపై వుంటుందని. ముఖ్యంగా దేశ చిహ్నమయిన నాలుగు సింహల గుర్తును మన శరీరంపై అలకరించేందుకు అర్హత కలిగిన వాడు పోలీస్ మాత్రమేనని, మనకు ఇచ్చిన ఈ గౌరవానికి తగ్గట్లుగా ప్రజలకు బాసటగా నిలవాలని. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకుంటే భవిష్యత్తులో మీకు అప్పగించిన విధుల్లో రాణించడం ద్వారా అధికారుల నుండి వ్యక్తిగత గుర్తింపు వుంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ వాచకాలను ట్రైనీ కానిస్టేబుళ్ళకు అందజేసారు. ఈ కార్యక్రమములో సిటిసి ప్రిన్స్‌పాల్ రాగ్యానాయక్, వైస్ ప్రిన్స్‌పాల్ రమణబాబు, ఆర్.ఐ ఉదయ భాస్కర్, ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్, మడికొండ ఇన్స్‌స్పెక్టర్ ప్రతాప్, సిటిసి ఎస్.ఐలు లలిత, రాజు, హరికృష్ణ,రణధీర్,విఠల్, సతీష్,ఎ.ఎస్.ఐ నర్సయ్యతో పాటు ఆవుట్ డోర్, ఇన్‌డోర్ సిబ్బంది పాల్గోన్నారు.

## మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని నరేంద్ర మోడీ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల అతి పెద్ద పండుగల్లో సమ్మక్క – సారలమ్మ జాతర ఒకటి అంటూ పీఎం మోదీ అన్నారు. ఈ జాతర భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక అంటూ హర్షం వ్యక్తం చేశారు. మనమంతా ఆ వన దేవతలకు ప్రణమిల్లాలని సూచించారు. వారు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తు చేసుకుందామని ఎక్స్? వేదికగా ప్రధాని ట్వీట్? చేశారు.

## బిజెపి మోసగాళ్ల ప్రభుత్వం మోడీవి చట్టబద్ధతలేని హామీలు




**వరంగల్,అక్షిత బ్యూరో:**

వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన, ఎస్ కే యం నాయకులు. ఈ నిరసన కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు కోరబోయిన కుమారస్వామి వీరగోని శంకరయ్య సుంచు జగదీష్ బైరబోయిన ఐలయ్య మైదంపాని ఎండి బషీర్ ఎండి పాషా ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా తెలంగాణ అధికార ప్రతినిధిగా ఏలూరి శ్యామ్

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన ఏలూరి శ్యామ్ గ్రామంలో విద్యార్థి నాయకుడిగా ఏబీవీపీ గ్రామ శాఖ అధ్యక్షులు మొదలైన రాజకీయ ప్రస్తావనం మండలం జిల్లా మొదలుకొని రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎదుగుతూ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మొదలుకొని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా నిరుద్యోగుల పట్ల నాటి ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ఖండిస్తూ నిరంతరం నిరుద్యోగ సమస్యపై కొట్లాడడం జరిగింది అట్టి విషయాలపై రాష్ట్ర పార్టీ కార్యవర్గం దళితుల సమస్యల పైన హక్కుల పోరాటం సామాజిక అంశాలు కుల వివక్షత పై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని. నాపై నమ్మకంతో అధికార ప్రతినిధిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కార్యవర్గానికి జిల్లా కార్యవర్ గం మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తూ మాట్లాడుతూ దళిత సమాజం ఒకసారి ఆలోచన చేసి ప్రపంచంలో భారతదేశ అభివృద్ధి ఆర్థిక వ్యవస్థబలోపితం కోసం దేశానికి ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఉండాలని అందరూ ఆ దిశగా ఆలోచన చేసి ఎన్నుకోవాల్సిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా అన్నారు.

## గోదావరి కీర్తి పురస్కారం అందుకున్న ఏఎస్ఐ. డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ కుమార్



**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

బుధవారం.రాజమహేంద్రవరంలో.అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ సౌజన్యంతో మరియు ఫిలామ తోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో పల్లె కిషోర్ కుమార్ కు ఈ యొక్క కీర్తి పురస్కారం ఇవ్వటం జరిగింది పల్లెకిషోర్ కుమార్ తబలా ప్లేయర్ మరియు గాయకుడు రంగస్థలం నటుడు మరియు సాంఘిక సేవా కార్యక్రమంలో పాల్గొనేవాడు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ సంక్షేమ సినిమాగ్రఫీ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ చేతుల మీదుగా ఈ యొక్క పురస్కారం తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కవులను కళాకారులను వివిధ రంగాలలో పలు సేవా కార్యక్రమాలు చేసిన వారిని గుర్తించి గోదావరి కళాదర్బారం వారిని అభినందించారు ఈ యొక్క కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంటు సభ్యుడు భరత్ రామ్ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా. డాక్టర్ ప్రతాప్. ఎం బాలగంగాధర్ కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ మీడియా అకాడమీ పార్థసారథి. రాజారావు. తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశంకు అభినందనల వెల్లువ





**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన మల్లేశంకు మాజీ సర్పంచ్ పారా సీతయ్య బుధవారం ఘనంగా శాలువా పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పారా సీతయ్య మాట్లాడుతూ పట్టుదలతో చదివి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి,కోదాడలో ఏఎస్ఐ గా బాధ్యతలు కొనసాగిస్తున్న తరుణంలోనే ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశంకు ప్రమోషన్ లభించటంచాలా అభినందనీయమని కోదాడ పట్టణంలో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు ఇంకా ఉన్నతమైన పదవులు సాధించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తోట శ్రీను పాలూరు సత్యనారాయణ సైదా నాయక్ వెంకట్రావు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు అన్నారు

## 2022- 23 యాసంగి (రబి) లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి....!జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య....!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు, మధ్యాహ్నం 12.30 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులు అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్ తో కలిసి యాసంగి లక్ష్యంపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 –23 యాసంగి సీజన్లో 1,43,351.360 మెట్రిక్ టన్నుల దిగుమతి అయిందని, ఇప్పటి వరకు 60% బియ్యం ధాన్యం దిగుమతి ఐనది, మిగిలిన 41,097 మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యం వెంటనే పూర్తి చేయాలని మిల్లరను ఉదేశించి ఆదేశించారు. జిల్లాలో, బాయిల్డ్ మరియు రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన ప్రతిరోజు లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిని ఏం. రోజా రాణి, సివిల్ సప్లై డిఎం ప్రసాద్, డి.టి శ్రీనివాసు, దేవా,మిల్లు అధ్యకులు బెల్దీ వెంకన్న, పజ్జూరి జయహరి, పి.దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేముల వీరేశంను సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం

### అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తాను.. వేముల వీరేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం స్వగృహంలో కలిసి శాంతించారు. ఈ సందర్భంగా బోగారం గ్రామంలో విగ్రహ దాత కునూరు సాయికుమార్ గౌడ్ సహకారంతో గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి నగరికల్ శాసనసభ్యులు వేముల వీరేశమును సహకారం కోరగా స్పందిస్తూ అంబేద్కర్ యువజన సంఘానికి ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. మీరు వెంట పాల్గొన్నవారు యువజన సంఘం అధ్యక్షుడు మేడి కృష్ణ విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షులు మేడి యాదయ్య కోశాధికారి మేడి నరసింహ. చింతల మల్లేష్ మేడి ఆంజనేయులు మేడి మేడి సాయిబాబా మల్లేష్ మేడి నరసింహ తాత. మేడి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర :క్షేత్ర స్థాయిలో ట్రాఫిక్ పర్యవేక్షస్తున్న వరంగల్ పోలీస్ కమిషనర్





**వరంగల్, అక్షిత బ్యూరో:**

మేడారం జాతర తరలివస్తున్న వాహనాలను క్రమబద్ధ కరించడంతో పాటు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ సిబ్బందితో కల్సి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఈ పర్యవేక్షణలో భాగంగా పసరా నుండి మేడారం వెళ్లే మార్గంలో వాహనాలు ముందుకు సాగేందుకు పోలీస్ కమిషనర్ సంబంధిత సెక్టార్ అధికారులకు పలు సూచనలు చేస్తూ ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ ముందుకు కొనసాగుతున్నారు.

## మృతి చెందిన పోలీస్ జాగిలానికి ఘనంగా నివాళులు అర్పించిన పోలీసులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

అనారోగ్యం మృతి చెందిన పోలీస్ జాగిలానికి పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళ్ళు అర్పించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ డాగ్ స్క్వాడ్ విభాగంలో గత ఎనిమిది సంవత్సరాలుగా హ్యాండ్లర్ యాకరాజు పర్యవేక్షణలో సేవలందిస్తున్న స్వీటీ పోలీస్ స్నిఫర్ జాగీలం అనారోగ్యంతో గత రాత్రి మృతి చెందింది. మృతి చెందిన పోలీస్ అధికారులు ఆర్. ఐలు స్పర్జన్, శ్రీధర్ తో డాగ్ స్క్వాడ్ విభాగానికి చెందిన సిబ్బంది సైతం మృతి చెందిన పోలీస్ జాగీలం కళేబరం పై పూల మాల ఉంచారు . అనంతరం సాయుధ పోలీసులు, అధికారులు, సిబ్బంది పోలీస్ జాగీలం స్వీటీకి గౌరవవందనం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ జాగీలం మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ లు ప్రభాకర్, ఆనంద్ తో ఇది సిబ్బంది పాల్గొన్నారు.

## సిగ్నల్స్ బంద్.. ప్రయాణికులకు ఇబ్బందులు....

### ప్రమాదాలకు గురికాకముందే సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి....

### నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



ప్రయాణికుల సౌకర్యార్థం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో జనగామ పట్టణ కేంద్రంలో ట్రాపిక్ నియంత్రణ కోసం ఏర్పాటుచేసిన సిగ్నల్స్ ప్రస్తుతం పనిచేయక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారనీ, ఇష్టారాజ్యంగా ప్రయాణం చేయడం వల్ల ప్రయాణికులు పలు ప్రమాదాలకు గురికాకముందే వెంటనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. గత నాలుగు రోజులుగా జనగామ చౌరస్తాలో సిగ్నల్స్ పని చేయకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు వాహనదారులు ప్రమాదాలకు గురైతున్నారనీ, మేడారం జాతర ఉన్నందున ప్రజలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణించడం వల్ల సిగ్నల్ ప్రాంతం ప్రమాదాలకు నిలువుటద్దంగా మారకముందే వెంటనే సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని జనగామ జిల్లా జేఏసీ నాయకుల డిమాండ్....

www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# చెంపపెట్టు

ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, వాటి జారీని తక్షణం నిలిపివేయాలని బ్యాంకులను ఆదేశిస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు మోడీ ప్రభుత్వానికి, బిజెపికి చెంపపెట్టు. కార్పొరేట్లకు దోచిపెట్టి అందుకు ప్రతిఫలంగా వారి నుంచి భారీగా నిధులు సమకూర్చుకొని రాజకీయాలను శాసించాలనుకున్న బిజెపికి సుప్రీం తీర్పుతో కొంతైనా అడ్డుకట్ట పడుతుంది. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, నిష్కళంక, పారదర్శక రాజకీయాలు కోరుకునే ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిన తీర్పిది. పాలక పార్టీ, కార్పొరేట్ల నడుమ 'నీకిది నాకిది' తరహాలో క్విడ్‌ప్రోకోకు ఎలక్టోరల్ బాండ్ల స్కీం దారి తీస్తుందన్నవారి ఆందోళనలను, వాదనలను సుప్రీం సమర్ధించింది. రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు చెల్లుబాటు కావని స్పష్టం చేసింది. ఎటువంటి వివరాలూ తెలియని ఎన్నికల బాండ్లను స్వీకరించడమంటే సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించడమేనంది. నల్లధనాన్ని అరికట్టేందుకు, పారదర్శకత కోసం ఈ స్కీం తెచ్చామన్న బిజెపి ప్రభుత్వ కుతర్కాన్ని తోసిపారేసింది. రాజకీయ పార్టీలకు రహస్యంగా అపరిమిత విరాళాలకు అనుమతిస్తూ కంపెనీల చట్టంలో చేసిన సవరణ ఏకపక్షమనీ తప్పుబట్టింది. బాండ్ల ద్వారా సేకరించే విరాళాల వివరాలను బహిర్గతం చేయాల్సిందేనని సుప్రీం నొక్కి వక్కాణించింది. ఇప్పటి వరకు జారీ చేసిన బాండ్ల వివరాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మార్చి 6 లోగా కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించాలని, ఆ వివరాలను 13 లోగా వెబ్‌సైట్‌లో ఇ.సి ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశించింది.




ఆర్‌టిఐ, ఐ.టి చట్టాలకు విరుద్ధంగా, కంపెనీల చట్టంలో ఏకపక్ష సవరణలతో ఎన్నికల బాండ్ల పథకాన్ని మోడీ సర్కారు ఎందుకు తీసుకొచ్చిందో ఈ కాలంలో బిజెపి జేబులోకి చేరిన అజ్ఞాత కార్పొరేట్ల విరాళాల వరదే చెబుతుంది. 2018 జనవరి నుంచి స్కీంను అమల్లోకి తెచ్చారు. ఎన్నికల బాండ్ అంటే ఒక విధంగా ప్రాంసరీ నోటు వంటిది. నిర్దిష్ట సమయాల్లో వాటిని బ్యాంకులు జారీ చేస్తాయి. బాండ్లను వ్యక్తులు, కంపెనీలు కొనుగోలు చేసి తమకు నచ్చిన రాజకీయపార్టీలకు విరాళంగా అందిస్తాయి. వాటిని పార్టీలు నగదుగా మార్చుకొని ఎన్నికలకు, పార్టీ కార్యకలాపాలకు ఉపయోగపెట్టుకుంటాయి. అయితే ఎవరు విరాళాలిచ్చారో బహిర్గతపర్చనవసరం లేదు. 2017-18 నుంచి 2022-23 వరకు దాదాపు 30 తడవల్లో 28 వేల బాండ్లను ఎస్‌బిఐ జారీ చేసింది. వాటి విలువ రూ.16,500 కోట్లకు పైమాటే. వాటిలో రూ.6,500 కోట్లు బిజెపి గల్లాపెట్టెలో పడ్డాయి. 2018-19, 2019-20 లలో 70-80 శాతం విరాళాలు బిజెపి ఖాతాకు చేరాయంటే, కార్పొరేట్లకు ఆ పార్టీకి మధ్య పెనవేసుకున్న మైత్రి బంధం తీవ్రత అవగతమవుతుంది. ఎలక్టోరల్ బాండ్లు రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేసేందుకేనని పర్యవసానాలబట్టి తెలుస్తోంది. ఎన్నికల నిధి సేకరణలో పెద్ద ఎత్తున గోప్యతతో కూడిన, పారదర్శకత లేని పద్ధతులకు బిజెపి ప్రభుత్వం తెరతీసిందని స్కీం వచ్చినప్పుడే సిపిఎం, పలు ప్రతిపక్ష పార్టీలు, ఎ.డి.ఆర్ వంటి సంస్థలు నిరసించాయి. సుప్రీం కోర్టులో సవాల్ చేశాయి. 2024 సార్వత్రిక ఎన్నికల ముంగిట బాండ్ల జారీ ప్రారంభానికి లోపే విచారణ పూర్తి చేయాలని విన్నవించిన మీదట కోర్టు గతేడాది అక్టోబర్‌లో విచారణ ముగించి తీర్పు రిజర్వ్ చేసింది. గురువారం తీర్పు వెలువరించింది. కార్పొరేట్లు అందించిన రాజకీయ నిధులకు బదులుగా రాయితీలు కట్టబెట్టడం మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం. ఇది ఆశ్రిత పెట్టుబడిదారీ లక్షణం. తొమ్మిదిన్నరేళ్లలో కార్పొరేట్లు బ్యాంకుల్లో తీసుకున్న రూ.14 లక్షల కోట్ల రుణాలను మోడీ సర్కారు రద్దు చేసింది. కార్పొరేట్ పన్నులో రూ.లక్షల కోట్ల సబ్సిడీలిచ్చింది. సహజ వనరులను, ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా అప్పగించింది. స్వేచ్ఛాయుతమైన న్యాయబద్ధమైన ఎన్నికలకు హామీ కల్పించే విధంగా అభ్యర్థులందరూ సమాన స్థాయిలో పోటీ పడాలనే సూత్రాన్ని ఈ విధంగా లభించిన ధనబలంతో బిజెపి వమ్ము చేస్తోంది. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఎన్నికల సంస్కరణలు అవశ్యమన్న డిమాండ్ బలంగా ముందుకొస్తోంది. ఎన్నికల సంస్కరణలే ప్రజాస్వామ్యానికి రక్ష.

## మూడోరోజూ అదే జోరు

### 72 వేల పాయింట్ల పైకి సెన్సెక్స్



**ముంబై,**

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు లాభాల్లో ముగిశాయి. బ్లూచిప్ సంస్థల షేర్లకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలకు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. హెవీవెట్ షేర్లు మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్బీఐలు లాభపడటంతో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మళ్లీ 72 వేల మార్క్‌ను అధిగమించింది. 72,165 పాయింట్ల నుంచి 71,644 పాయింట్ల శ్రేణిలో కదలాడిన సెన్సెక్స్ చివరకు 227.55 పాయింట్లు పెరిగి 72,050.38 వద్ద ముగిశాయి. వాహన, ఎనర్జీ, యుటిలిటీ స్టాక్‌లకు డిమాండ్ అధికంగా ఉండటం కలిసొచ్చింది. మరో సూచీ నిఫ్టీ 70.70 పాయింట్లు పెరిగి 21,910.75 పాయింట్లకు చేరుకున్నది. చివరి గంటలో మదుపరులు ఎగబడి కొనుగోళ్లు జరపడంతో సూచీలు లాభాల్లోకి వచ్చాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలకు మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల మద్దతు లభించింది.

## హ్యుందాయ్ అల్ట్రా-ఫాస్ట్ చార్జింగ్ స్టేషన్లు

### హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఏర్పాటు

**న్యూఢిల్లీ,**

చార్జింగ్ సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈవీ కార్ల కస్టమర్లకోసం ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హ్యుందాయ్ అల్ట్రా-ఫాస్ట్ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా ఒకేసారి 11 అల్ట్రా-ఫాస్ట్ పబ్లిక్ చార్జింగ్ స్టేషన్లను ప్రారంభించింది. వీటిలో హైదరాబాద్‌తోపాటు ముంబై, పుణె, అహ్మదాబాద్, గురుగ్రామ్, బెంగళూరులలో అల్ట్రా-ఫాస్ట్ డీసీ చార్జింగ్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటితోపాటు జాతీయ రహదారులైన ఢిల్లీ-ఛండీగఢ్, ఢిల్లీ-జైపూర్, హైదరాబాద్-విజయవాడ, ముంబై-సూరత్, ముంబై-నాసిక్ రోడ్లపై ఐదు అల్ట్రా-ఫాస్ట్ డీసీ చార్జింగ్ స్టేషన్లను కూడా నెలకొల్పింది. వీటిలో అన్ని చార్జింగ్ స్టేషన్లు రోజంతా తెరిచివుండనున్నాయని తెలిపింది. ఒక్కో స్టేషన్లలో డీసీ 150 కిలోవాట్లు, డీసీ 60 కిలోవాట్లు, డీసీ 30 కిలోవాట్ల సామర్థ్యంతో మూడు చార్జింగ్ పాయింట్లను నెలకొల్పింది.

# పేటీఎంపై ఈడీ కత్తి

## ఎగ్జిక్యూటివ్‌లపై ప్రశ్నల వర్షం డాక్యుమెంట్లు స్క్రూటినీ

**న్యూఢిల్లీ,**

బ్యాంకింగ్ రెగ్యులేటర్ రిజర్వ్‌బ్యాంక్ నిషేధానికి గురైన పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. తొలుత ఆర్బీఐ నుంచి కావాల్సిన సమాచారం అందుకున్న ఈడీ అధికారులు గురువారం పేటీఎం సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. విదేశాలకు నగదు బదిలీకి సంబంధించిన ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా)ను పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఉల్లంఘించిందన్న ఆరోపణలతో ఈడీ దర్యాప్తు మొదలుపెట్టింది. అయితే ఫారెక్స్ ఉల్లంఘనలకు పాల్పడలేదని ఇప్పటికే సంస్థ ఖండించినప్పటికీ, ఇందుకు సంబంధించి పేటీఎం సమర్పించిన కొన్ని డాక్యుమెంట్ల ఆధారంగా పేటీఎం ఎగ్జిక్యూటివ్‌లను ప్రశ్నించారు. మరికొంత సమాచారం కావాలని ఈడీ అధికారులు అడిగారని, ఇప్పటివరకూ అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ కాలేదని అధికార వర్గాలు వివరించాయి. ఫెమా చట్టాన్ని ఉల్లంఘించినట్లు తేలితే ఈడీ కేసు రిజిస్టర్ చేస్తుంది.

## పీఎంఎల్‌ఏ కింద ఇప్పటికే నిఘా

ప్రివెన్షన్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్‌ఏ) కింద పేటీఎం కార్యకలాపాలపై కొద్దికాలంగా దర్యాప్తు జరుగుతున్నదని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో పేటీఎం బ్రాండ్ నేమ్‌తో ఫైనాన్షియల్ సర్వీసెస్ అందింపే ఒన్97 కమ్యూనికేషన్స్, దాని అనుబంధ బ్యాంకింగ్ సబ్సిడరీ పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌లు పలు నోటీసులు అందుకున్నాయి. ఈ విషయాన్ని పేటీఎం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు వెల్లడిస్తూ తమ కస్టమర్లు, వారికి సంబంధించిన సంస్థల వివరాలు సమర్పించాలని, వివరణలు ఇవ్వాలంటూ ఈడీతో పాటు ఫైనాన్షియల్ ఇంటిలిజెన్స్ యూనిట్ (ఎఫ్ఐయూ) నుంచి నోటీసులు వచ్చాయని తెలిపింది. వీటిపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని, డాక్యుమెంట్లను అందిస్తున్నట్టు పేటీఎం వివరించింది. మర్చెంట్ ఐడీలను క్రియేట్ చేసుకుని ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా చైనా మొబైల్ ఫోన్ యాప్స్ నిధుల్ని తరలిస్తున్న కేసులో పేటీఎం, ఇతర ఆన్‌లైన్ పేమెంట్ వాలెట్స్ పై ఈడీ దర్యాప్తు జరుపుతున్నది. అలాగే పీఎంఎల్‌ఏ చట్టం సెక్షన్ 13 కింద 'రిపోర్టింగ్ ఎంటిటీ'కి అవసరమైన నిబంధనల్ని పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ పాటిస్తున్నదా? లేదా? అనే అంశాన్ని విశ్లేషించి, రిపోర్ట్ చేయాలంటూ ఆర్బీఐని ఎఫ్ఐయూ కోరింది. యాంటీ మనీ లాండరింగ్ చట్టంలోని ఈ సెక్షన్ కింద నిధుల్ని తరలిస్తున్న క్లయింట్లు, ఆ నిధులు అందుకునేవారికి చెందిన లావాదేవీలను, డాక్యుమెంట్లతో పాటు క్లయింట్లకు చెందిన అకౌంట్ ఫైళ్లు, బిజినెస్ కరస్పాండెన్స్ వివరాల్ని ఎఫ్ఐయూకు సంబంధిత ఆర్థిక సంస్థ సమర్పించాల్సి ఉంటుంది.

షేరు మరింత పతనం

ఈడీ దర్యాప్తు వార్తల నేపథ్యంలో గురువారం పేటీఎం మాతృసంస్థ ఒన్97 కమ్యూనికేషన్స్ షేరు మరో ఐదు శాతం పతనమయ్యింది. ఎక్స్ఛేంజీలు ఈ షేరుకు అనుమతించిన 5 శాతం లోయర్ సర్క్యూట్ పరిమితి రూ.325 వద్ద ఫ్రీజ్ అయ్యింది. ఈ స్టాక్ లిస్టయిన తర్వాత ఇదే అత్యంత కనిష్ఠస్థాయి. జనవరి 31న ఆర్బీఐ నిషేధం విధించిన తర్వాత ఇప్పటివరకూ ఇది 60 శాతం పడిపోయింది. ఇన్వెస్టర్లు దాదాపు రూ. 27,000 కోట్ల సంపద కోల్పోయారు. ఫిబ్రవరి 29 తర్వాత పేటీఎం బ్యాంక్ డిపాజిట్లు తీసుకోరాదని, కస్టమర్ ఖాతాలు, వ్యాలెట్లలో టాప్ అప్స్. ఫాస్ట్‌ట్యాగ్స్, ప్రిపెయిడ్ సాధనాలు ఇవ్వరాదంటూ జనవరి 31న ఆర్బీఐ నిషేధ చర్యల్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. అలాగే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై తాము ప్రకటించిన చర్యల్ని సమీక్షించే ప్రసక్తే లేదని రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ శక్తికాంత్‌దాస్ మూడు రోజుల క్రితమే స్పష్టం చేసినదీ విదితమే.




# పసిడి డిమాండ్ 900 టన్నులు

## వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇండియా ఎండీ సోమసుందరం

**న్యూఢిల్లీ,**

భారత్‌లో పసిడికి డిమాండ్ అంతకంతకు పెరుగుతున్నది. గరిష్ఠ స్థాయిలో ధరలు కొనసాగుతున్నప్పటికీ కొనుగోళ్లు మాత్రం ఆగడం లేదు. ప్రస్తుత సంవత్సరంలో దేశీయంగా 900 టన్నుల పసిడికి డిమాండ్ ఉంటుందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇండియా ఎండీ సోమసుందరం తాజాగా వెల్లడించారు. ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో డిమాండ్ అంతంత మాత్రమే ఉన్నప్పటికీ, రెండో సగభాగంలో బంగారం అమ్మకాలు ఊపందుకునే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. 2023లో 745.7 టన్నుల విలువైన పసిడి విక్రయాలు జరిగాయి. అంతక్రితం ఏడాదితో పోలిస్తే 3 శాతం తగ్గింది. పుత్తడి ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడం

**700-800 టన్నుల స్థాయిలోనే..**

గడిచిన ఐదేండ్లుగా భారత్‌లో పసిడి అమ్మకాలు 700 టన్నుల నుంచి 800 టన్నుల స్థాయిలోనే నమోదవుతున్నాయి. కానీ, ఈ ఏడాది మాత్రం 800-900 టన్నుల స్థాయికి చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని చెప్పారు. దేశ ఆర్థిక రంగం పరుగులు పెడుతుండటం, అధిక ఆదాయ వనరులు సమకూరుతుండటం ఇందుకు కారణమని ఆయన చెప్పారు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశాలుండటంతో డిమాండ్ మరింత పెరగడానికి దోహదపడనున్నదన్నారు. ఈ ఏడాది సాదరణ ఎన్నికలు జరుగుతుండటంతో పుత్తడికి డిమాండ్ పెరిగేందుకు ఆస్కారం ఉన్నదని పేర్కొన్నారు. స్విట్జర్లాండ్, యూఏఈ, పెరూ, ఘనా దేశాల నుంచి భారత్ అత్యధికంగా పసిడి దిగుమతి చేసుకుంటున్నది. ప్రస్తుతం దేశీయంగా ధరలు తగ్గుముఖం పట్టాయని, దీంతో ఈ ఏడాది మరో 100 టన్నులు పెరిగేందుకు ఆస్కారం ఉన్నదని పేర్కొన్నారు. అంతర్జాతీయ దేశాలు అనిశ్చిత పరిస్థితి నెలకొనడంతో 2023లో బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే.



**వడ్డీరేట్లు తగ్గే అవకాశం**

ఈ ఏడాది ద్వితీయార్థంలో పలు సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటంతో పుత్తడికి డిమాండ్ పెరిగేందుకు అవకాశాలున్నాయని పేర్కొన్నారు. 2022లో రూ.52 వేల నుంచి రూ.53 వేల స్థాయిలో కదలాడిన బంగారం 2023లో రికార్డు స్థాయి రూ.65 వేల మార్క్‌ను అధిగమించింది. మరోవైపు, అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో పసిడి వినిమయం 4 శాతం తగ్గి 266.2 టన్నులకు పడిపోయింది.

# కృష్ణార్పణం.. మార్పుతో పరిపూర్ణం

ఏదైనా జరగాలని బలంగా కోరుకుంటే అది జరిగి తీరుతుందంటారు! 'తెలంగాణకు ప్రాణాధారమైన కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేయాలి' అని కాంగ్రెస్ పార్టీ ఏడు దశాబ్దాల కిందటనే బాగా బలంగా కోరుకుంది కాబోలు. సమయం ఎక్కువ తీసుకున్నా ఆ పార్టీ విజయవంతంగా ఆ ప్రక్రియను పూర్తి చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో సాధ్యమైనంత వరకు కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులకు గండి కొట్టింది. ఆరు దశాబ్దాల సమైక్య రాష్ట్రంలో ట్రిబ్యునళ్ల వద్ద పాలకుల తీరు%ా% తెలంగాణపై నీటి వివక్షలను చూస్తే అన్యాయం కండ్లకు కట్టినట్టుగా కనిపిస్తుంది. స్వరాష్ట్ర ఏర్పాటుతో తెలంగాణకు న్యాయపరమైన వాటా దక్కి ఒడ్డున పడుతుందనే ఆశలు చిగురించాయి. కేంద్రం పుణ్యాన ఇప్పటికీ అది అందని ద్రాక్షగానే మిగిలింది. ఈలోగా 'మార్పు' అంటూ కొలువుదీరిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ సంకల్పాన్ని పరిపూర్ణం చేసింది. తెలంగాణ రాష్ట్రాన్ని 'హస్త'గతం చేసుకున్న రెండు నెలల్లోపే కృష్ణార్పణం అంటూ కృష్ణా ప్రాజెక్టులకు నీళ్లొదిలింది. నాగార్జునసాగర్‌ను పూర్తిగా కేంద్రానికి అప్పగించడంతో 'భౌగోళికంగా' తెలంగాణ గట్టున ఉన్నా%ా% జలాలను తరలించుకుపోవడంలో ఆంధ్రప్రదేశ్ గట్టెక్కినట్లయింది. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు లేనప్పుడు సైతం గొలుసుకట్టు చెరువులతో కళకళలాడిన తెలంగాణ ప్రాంతం ఇప్పుడు అటు చెరువులు నిండే పరిస్థితిలేకఇటు నదీజలాలు రాకరెంటికి చెడిన రేవడిలా తయారవుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



ఏదైనా ఒక వాదన చేయాలంటే అందుకు బలమైన ప్రాతిపదిక ఉండాలి. కృష్ణాజలాల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఆది నుంచి అన్యాయం చేసిందనేందుకు గట్టి పునాదులే ఉన్నాయి. 'కృష్ణా ప్రాజెక్టులను ఎవరు అప్పగించారు? ఎవరో రాసిన మినిట్స్ చూసి మాట్లాడితే ఎట్లా?' అని రెండు రోజుల కిందట అసెంబ్లీ వేదికగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సెలవిచ్చారు. మంత్రి హోదాలో ఇలా మాట్లాడటం విడ్డూరంగానే ఉంది. ఎందుకంటే, మినిట్స్ జారీ చేసింది.. ఏపీ ప్రభుత్వమో, ప్రైవేటు సంస్థనో కాదు! సాక్షాత్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ నుంచి అధికారికంగా విడుదలైన మినిట్స్ అవి. దాన్ని 'మేం ఖాతరు చేయము' అంటే కుదురుతుందా? నిన్నటి వరకు నాగార్జునసాగర్ పూర్తిగా తెలంగాణ ప్రభుత్వ ఆధీనంలో ఉండటంతో ఇలా మొండికేసినా కేంద్రం, ఏపీ ఏమీ చేయలేకపోయాయి. కానీ, ఇప్పుడు వాళ్లకు ఆ అవసరం లేదు. ఒక కాగితాన్ని తెలంగాణ ముఖాన కొట్టి, చేయాల్సిన కార్యాన్ని నిశ్చితంగా చక్కబెడతాయి. అటు సాగర్, ఇటు శ్రీశైలం రెండు ప్రాజెక్టులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఇప్పుడు కేంద్రం చేతుల్లోనే ఉన్నాయి.ప్రతి నీటి బొట్టుకు కేంద్రం ముందు మోకరిల్లడం, కృష్ణా నదినే ఏపీ మళ్లిస్తుంటే లేఖల మీద లేఖలు రాస్తూ గగ్గోలు పెట్టడం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి. జల దోపిడీని అడ్డుకోవడం దేవుడెరుగు.. నియంత్రించేంత పట్టుగానీ, ఇతరుల జుట్టు గానీ మన చేతుల్లో లేకుండాపోయింది. పొరపాటో, తెలంగాణ గ్రహపాటో తెలియదు గానీ, తెలంగాణను నిలువునా ముంచే కొన్ని కీలకమైన 'మార్పు'లు కాంగ్రెస్ హయాంలోనే జరుగుతుంటాయి.. చరిత్రలో పదిలంగా నిలిచిపోతుంటాయి.కాంగ్రెస్–తెలంగాణ కెమిస్ట్రీ అలాంటిదేమో మరి!

## తెలంగాణ ప్రయోజనాలకు మొదటి విఘాతం

మధ్య తరగతి కుటుంబానికి చెందిన పిలగాడు, కాస్త ఆర్థికంగా బలంగా ఉన్న కుటుంబంలోని పిల్లోడితో తిరుగుతుంటే%ా% 'ఎందుకురా! ఆ పిలగానెమ్మటి తిరుగుతవ్. వాళ్ల నాయన బాగా సంపాదించిండు. వాళ్లెట్ల తిరిగినా నడుస్తది! కానీ, మనకు నడవదు'.. అని తల్లిదండ్రులు మందలించడం గ్రామీణ వాతావరణంలో పెరిగిన మనందరం వినే ఉంటాం. కృష్ణాజలాల కేటాయింపుల్లో ఆంధ్రప్రదేశ్–తెలంగాణ బంధం కూడా ఇలాంటిదే. స్వతంత్రంగా హైదరాబాద్ స్టేట్‌లో ఉండే తెలంగాణ ప్రాంతం ఎప్పుడైతే ఆంధ్రప్రదేశ్‌తో కలిసిందో%ా% అప్పటి నుంచి కడుపు కాలినోడిది పోరాటం! కడుపు నిండినోడికి చెలగాటం అన్నట్టుగా తయారైంది. మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి ఏపీల మధ్య బచావత్ ట్రిబ్యునల్ కృష్ణాజలాల పంపిణీ చేపట్టినప్పుడు ఒక దశలో స్కీం–ఏ, స్కీం–బీ అనే విధానాలను ముందుంచింది. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం స్కీం–ఏ అంటే.. ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర తమకు కేటాయించిన నికర జలాల్ని వాడుకున్న తర్వాత మిగిలిన జలాలను ఆంధ్రప్రదేశ్ వాడుకోవాలి. నీళ్లు ఎక్కువ వచ్చినా, తక్కువ వచ్చినా ఏపీ భరించాలే గానీ పేచీ పెడితే కుదరదు. ఆ రెండు రాష్ట్రాలకు కేటాయించిన నికర జలాల కంటే అదనంగా ఎంత భారీ మొత్తం వచ్చినా ఉమ్మడి ఏపీ వాడుకునే స్వేచ్ఛ ఉంటుంది. కాకపోతే హక్కు అనేది ఉండదు. స్కీం–బీ అంటే%ా% కృష్ణా నదిలో ఏ సంవత్సరంలోనైనా నీళ్లు ఎక్కువైనా, లోటులో ఉన్నా మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ (ఉమ్మడి రాష్ట్రం) పంచుకోవాలి. అంటే వర్షాభావ పరిస్థితుల్లోనూ మూడు రాష్ట్రాలు ఆ లోటును సమానంగా పంపిణీ చేసుకోవాలి. కానీ, ఆంధ్రప్రదేశ్ మాత్రం స్కీం–ఏ వైపు మాత్రమే మొగ్గు చూపింది. అంటే మహారాష్ట్ర వాడుకోగా దిగువకు వచ్చే వరదను కర్ణాటక ఆల్మట్టిలో బంధిస్తుంది. 129.72 టీఎంసీల సామర్థ్యమున్న ఆ ప్రాజెక్టు నిండిన తర్వాత 37.69 టీఎంసీలతో దిగువన ఉన్న నారాయణపూర్ నిండితే గానీ జూరాల వైపు వరద రాదు. బచావత్ సమయంలోనే కాదు%ా% బ్రిజేష్ ట్రిబ్యునల్ సమయంలోనూ ఉమ్మడి ఏపీ పాలకులు ఇదే రీతిన వ్యవహరించారు.ఆల్మట్టి ఎత్తును 519.40 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచుకోవచ్చనే అంశంపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు వాదనలు జరుగుతున్న సమయంలో కర్ణాటక ప్రభుత్వం 2009లో అప్పటి ఉమ్మడి సర్కారుకు ఒక లేఖ రాసింది. ఆల్మట్టి ఎత్తును 524.256 మీటర్లకు పెంచుకునేందుకు సహకరిస్తే%ా% 50 టీఎంసీల నీటిని నిల్వ చేసి దిగువకు వదులుతామని ఆఫర్ ఇచ్చింది. వాస్తవంగా అందుకు అంగీకరించి ఉంటే వర్షాభావం నెలకొన్నప్పుడు కచ్చితంగా కర్ణాటక కిందకు 50 టీఎంసీలను కిందకు వదిలేది. ఈ మేరకు రెండు రాష్ట్రాలు బయట మాట్లాడుకోవచ్చని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వెసులుబాటు కూడా ఇచ్చిందని మినిట్స్‌లోనే నమోదైంది. కానీ, కర్ణాటక వదిలే 50 టీఎంసీల జలాలు.. దిగువన జూరాలకే ఎక్కువగా పరిమితం అవుతాయి. ముఖ్యంగా కృష్ణా డెల్టా దాకా వచ్చే పరిస్థితి ఉండదని అప్పటి పాలకులు దాన్ని తిరస్కరించారు.

# మేడారానికి జాతీయ హోదా ఎప్పుడు?

మానవ జాతి అభివృద్ధి చెందుతూ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఎదుగుతున్నప్పటికీ నాగరికత మూలాలను, సంస్కృతి సాంప్రదాయాల్ని మరవకూడదు. వాటిని జాతరలు, పండుగల ద్వారా ముందు తరాలకు పరిచయం చేయాలి. పండుగలు, జాతరల ద్వారా సంస్కృతి సంప్రదాయాలను తర్వాతి తరాలకు అందించడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత. అయితే ఈ విషయంలో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దక్షిణాదిపై వివక్ష చూపిస్తున్నది. దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలన్న డిమాండ్‌పై మీనమేషాలు లెక్కిస్తున్నది. ఇది తెలంగాణ ప్రజలను ఆగ్రహానికి, అసంతృప్తికి గురి చేస్తున్నది. భారత్ లాంటి భిన్నత్వంలో ఏకత్వం ప్రతిబింబించే దేశంలో అన్ని మతాల వారు కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం ఒక విశిష్ట లక్షణం. కుంభమేళా తర్వాత అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే మేడారం జాతర ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరగా గుర్తింపు పొందింది. భక్తుల చిరకాల కోరికైన మేడారం జాతరకు జాతీయ హోదా కేంద్రం చిన్నచూపుతో ఇంకా కలగానే ఉంది. ఇప్పటికే ఏ నోట విన్నా మేడారం ముచ్చట్లే. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా, విన్నా మేడారం జాతర సందడి కనిపిస్తున్నది. ఫిబ్రవరి 21న మొదలయ్యే మేడారం జాతర నాలుగు రోజుల పాటు కొనసాగుతుంది. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. కుంభమేళా తర్వాత అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే ఈ జాతరకు తెలంగాణలో పాటు ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘఢ్, మహారాష్ట్ర, ఒరిస్సా తదితర పొరుగు రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుండి కూడా భక్తులు, సందర్శకులు తరలి వస్తారు. లక్షలాది మంది జనంతో ఆ నాలుగు రోజులు మేడారం వనమంతా జన సంద్రంగా మారుతుంది. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనిచ్చే క్రమంలో స్వరాష్ట్రంలో బోనాలు, బతుకమ్మలను రాష్ట్ర పండుగలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించింది. ఆ క్రమంలోనే 2014లోనే మేడారం జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించి తెలంగాణ సంస్కృతి, పండుగల వైభవానికి కృషి చేసింది.మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఏండ్లుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం గట్టిగా ప్రయత్నించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుండి కనీస స్పందన లేకుండా పోయింది.

ఉత్తరాది రాష్ట్రాలకు సంబంధించిన పండుగలకు, జాతరలకు జాతీయ హోదా కల్పిస్తున్న బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష చూపుతున్నది. గంగ, ప్రయాగ కుంభ మేళాలకు జాతీయ హోదా ఇచ్చిన మోదీ సర్కార్ తెలంగాణలో జరుగుతున్న మేడారం గిరిజన జాతరను విస్మరించింది. గతంలో కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి హోదాలో మేడారం జాతర సందర్శించిన అర్జున్ ముండా మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించడం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. కుంభ మేళాలకు కోట్లాది రూపాయలు కేటాయించే కేంద్రం తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరకు తగిన నిధులు కేటాయించకపోవడంపై తెలంగాణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్న తెలంగాణ బిడ్డ కిషన్ రెడ్డి మేడారం జాతరకు జాతీయ హోదా తీసుకురావడంతో పాటు కేంద్ర నిధులు వచ్చేలా కృషి చేయాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నప్పటికీ ఆయన నుంచి తగిన ప్రయత్నం కనిపించడం లేదు. ఈ ఏడాది జరిగే మేడారం జాతర అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా రూ.100 కోటన్లు కేటాయించి చేతులు దులుపుకుంది. కేంద్రమైతే ఈసారి నయా పైసా నిధులు కూడా కేటాయించకపోవడం బాధాకరం. తెలంగాణ నుండి బీజేపీ, కాంగ్రెస్‌ల తరపున లోక్‌సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు మేడారం జాతరకు నిధుల సాధనపై దృష్టి సారించకపోవడం వారి చిత్తశుద్ధి లేమిని నిరూపిస్తున్నది.మేడారం జాతరకు వచ్చే భక్తుల మనోభావాలను, రాష్ట్ర ప్రజల అభ్యర్థనను గౌరవించి కేంద్రం వెంటనే మేడారానికి జాతీయ హోదా కల్పించాలి. కనీసం రూ.200 కోట్ల నిధులు కేటాయించాలి. ఆదివాసీలను ఎన్నికల్లో ఓటు బ్యాంకులాగా మాత్రమే చూడకుండా వారి పండుగలు, జాతరలకు ప్రాధాన్యత ఇవ్వాలి. నాగరికతకు మూలమైన వారి ఆచారాలను గౌరవించాలి. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 9.3 శాతంగా ఉన్న ఆదివాసీ గిరిజనుల పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించడమే కేంద్ర ప్రభుత్వ తక్షణ కర్తవ్యం కావాలి.



# నిస్వార్థ నాయకుడు



దేశ స్వాతంత్ర్యం కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిస్వార్థంగా పోరాటం చేసిన నాయకుడు భూపతి కృష్ణమూర్తి. ఏ పదవులు ఆశించకుండా సొంత ఆస్తులను సైతం ఉద్యమాల కోసం ధారపోసిన త్యాగశీలి ఆయన. అభిమానులు తెలంగాణ గాంధీగా పిలుచుకొనే ఆయన జీవితమంతా పోరాటాలమయం.. భావి తరాలకు ఆదర్శప్రాయం.కరీంనగర్ జిల్లా ముల్కనూర్‌కు చెందిన భూపతి కృష్ణమూర్తి 1926 ఫిబ్రవరి 21న వరంగల్‌లో జన్మించారు. 1944లో మహాత్మాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా కృష్ణమూర్తి జాతిపితతో పది రోజులు గడిపారు. గాంధీజీ స్ఫూర్తితో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. 1946 ఆగస్టు 11న హయగ్రీవాచారితో కలిసి ఓరుగల్లు కోట మీద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అదే సమయంలో రజాకార్ల దాష్టీకాన్ని ధైర్యంగా ఎదుర్కొన్నారు. 1947–48 మధ్య కాలంలో హైదరాబాద్ విమోచన పోరాటంలో చురుగ్గా పాల్గొని అజ్ఞాత జీవితం గడిపారు.1948లో జరిగిన గంథాలయోద్యమంలో సైతం పాల్గొన్నారు. ఇడ్లీ -సాంబార్ వ్యతిరేక ఉద్యమంలోనూ క్రియాశీలకంగా పనిచేశారు. 1952లో భూపతి కృష్ణమూర్తి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నినాదాన్ని ప్రచారం చేశారు. 1953–54లో ఫజల్ అలీ కమిషన్ వరంగల్ వచ్చినప్పుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం డిమాండ్‌ను బలంగా వినిపించారు. తెలంగాణను ఎట్టి పరిస్థితుల్లోనూ వేరే ప్రాంతంతో కలపొద్దని అవిశ్రాంతంగా పోరాటం చేశారు. వయోభారంతో బాధ పడుతున్నప్పటికీ 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించారు.1967లో వరంగల్ మున్సిపల్ కౌన్సిలర్‌గా భూపతి కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యం కాదేమోనని నమ్మకం సన్నగిల్లుతున్న సమయంలో యువకులు, మేధావులతో కలిసి తెలంగాణ ప్రజా సమితి ఏర్పాటు చేసి తెలంగాణవాదుల్లో మరోసారి ఆశను రేకెత్తించారు. 1970–74లో దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ సర్కిల్ సలహా మండలి సభ్యునిగా పనిచేశారు. 1982 జనవరి 19న కార్మిక సంఘాల జాతీయ సమన్వయ సంఘం నిర్వహించిన భారత్ బంద్‌లో పాల్గొని అరస్టై వారం రోజుల పాటు జైలు జీవితం అనుభవించారు.సమాజంలో ప్రతి ఒక్కరూ ఆర్థిక స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో 1953లో ముల్కనూరు కో–ఆపరేటివ్ సొసైటీని స్థాపించి వ్యవస్థాపక అధ్యక్షునిగా పనిచేశారు. ఈ సంఘాన్ని ఆసియా ఖండంలోనే ఆదర్శంగా, అతి పెద్ద సహకార సంఘంగా తీర్చిదిద్దారు. వరంగల్ వ్యవసాయ గ్రేన్ మార్కెట్ సభ్యునిగా, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అడ్తి అధ్యక్షునిగా, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శిగా సేవలందించారు. వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గాబీ వరంగల్ పట్టణ, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు.ఆయన కృషి ఫలితంగా వరంగల్‌లో పలు విద్యాసంస్థలు ఏర్పాటయ్యాయి. 1982 నుంచి 1985 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యుడిగా కృష్ణమూర్తి పనిచేశారు. ఆయన పోరాట స్ఫూర్తికి గుర్తింపుగా స్వతంత్ర సమర కేసరి, కాళోజీ అవార్డులు లభించాయి. జీవితాంతం మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఆచరించిన భూపతి కృష్ణమూర్తి తాను కల గన్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కండ్లారా చూసి 2015 ఫిబ్రవరి 15న వరంగల్‌లో తుదిశ్వాస విడిచారు. ఆయన నిస్వార్థ పోరాట మార్గం మనకందరికీ స్ఫూర్తిదాయకం.

# రైతు పంటకు మద్దతు ఇవ్వరా!

'ఢిల్లీ చలో' మార్చ్ ప్రధాన డిమాండ్లలో ఒకటి కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)పై చట్టపరమైన హామీ. ఎంఎస్పీకి హామీ ఇవ్వడం వల్ల ప్రభుత్వ ఆర్థిక వ్యయం పెరుగుతుందని ప్రజలను గందరగోళానికి గురిచేయడానికి మీడియా ఆధారిత కథనాలకు ప్రభుత్వం ఆజ్యం పోస్తున్నది. ఏడాదిపాటు సాగిన కిసాన్ ఆందోళనలో అప్పుడు నిరసన తెలిపిన రైతులు చేసిన ప్రధాన డిమాండ్లలో మొదటిది మూడు వ్యవసాయ సంస్కరణ చట్టాలను రద్దు చేయడం. రెండోది ఎంఎస్పీపై చట్టపరమైన హామీ. మోడీ ప్రభుత్వం చివరికి మొదటిదానికి అంగీకరించినప్పటికీ, రెండోదానికి ఎప్పుడూ కట్టుబడి లేదు.ఎంఎస్పీని చట్టబద్ధం చేయడానికి ప్రభుత్వానికి రెండు మార్గాలున్నాయి. మొదటిది ఎంఎస్పీ చెల్లించాలని ప్రైవేటు కొనుగోలుదారులపై ఒత్తిడి చేయడం. దాంతో మండీ వేలంలో బిడ్డింగ్‌కు ఫ్లోర్ ప్రైస్‌గా కూడా ఎంఎస్పీ పని చేస్తుంది. ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్పీని చెల్లించాలనే నిర్బంధం ఏ పంటకూ లేదు. రెండో మార్గం ఏమిటంటే, రైతులు పండించే మొత్తం పంటను ప్రభుత్వమే ఎంఎస్పీ ప్రకారం కొనుగోలు చేయడం. సామాజిక సంక్షేమం, వ్యవసాయ సబ్సిడీలు, ఇతర ముఖ్యమైన పథకాల మాదిరి ఇది కూడా రైతులకు ప్రయోజనకరమే.

2019-20లో ఆందోళనకు ముందు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వంటి ప్రభుత్వ సంస్థలు 38.99 మెట్రిక్ టన్నుల గోధుమలను ఎంఎస్పీ ప్రకారం కొనుగోలు చేశాయి. 105.23 లక్షల బేళ్ల పత్తి (ఎంఎస్పీ విలువ రూ.28,202 కోట్లు), 2.1 మెట్రిక్ టన్నుల శనగలు (రూ.10,238 కోట్లు), 0.7 మెట్రిక్ టన్నుల కందిపప్పు (రూ.4,176 కోట్లు), వేరుశనగ (రూ.3,614 కోట్లు)లను కొనుగోలు చేశాయి.ఎంఎస్పీ హామీ వల్ల ప్రభుత్వానికి రూ.17 లక్షల కోట్ల భారం పడుతుందన్న మోదీ ప్రభుత్వ అంచనా తప్పు. నిర్దేశిత పథకం లేదా ధరల స్థిరీకరణ నిధిలో భాగంగా ఎంఎస్పీని చెల్లించేందుకు ప్రభుత్వానికి వాస్తవ వ్యయం రూ.50,000 కోట్లకు మించకపోవచ్చు. 2019-20లో ఉత్పత్తి అయిన 23 రకాల పంటల మొత్తం ఎంఎస్పీ విలువ సుమారు రూ.10.78 లక్షల కోట్లు. అయితే ఈ ఉత్పత్తులన్నీ మార్కెటింగ్ కావు. రైతులు దానిలో కొంత భాగాన్ని స్వీయ వినియోగం కోసం, తదుపరి సీజన్ విత్తనం కోసం నిల్వ చేసుకుంటారు.వివిధ పంటల మార్కెట్ మిగులు నిష్పత్తి రాగులకు 50%, జొన్నలకు 65-70%, గోధుమలకు 75%, వరికి 80%, చెరకుకు 85%, పప్పుధాన్యాలకు 90%, పత్తి, జనపనార, సోయాబీన్, పొద్దుతిరుగుడు పంటలకు 95 శాతానికి పైగా ఉంటుందని అంచనా. సగటున 75 శాతం తీసుకుంటే రూ.8 లక్షల కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుంది. ఇది రైతులు వాస్తవంగా విక్రయించే మార్కెట్ చేయదగిన మిగులు. అయితే ఇప్పటికే వరి, గోధుమలు, పత్తి, పప్పుధాన్యాలు, నూనెగింజలు మొదలైన వాటిని ఎంఎస్పీకి కొనుగోలు చేస్తున్నందున, మిగిలిన వాటికి ఎంఎస్పీ చెల్లింపునకు ప్రభుత్వం గణనీయమైన అదనపు ఆర్థిక వ్యయాన్ని చేయాల్సిన అవసరం లేదు.భారతీయ నగరాల్లో పంటల రిటైల్ మార్కెటింగ్‌లో కనిపించే మధ్యతరగతి లాభదాయక పద్ధతుల కారణంగా, పంటలు, కూరగాయలు లేదా మిగిలిన ఉత్పత్తులను పట్టణ మార్కెట్లో విక్రయించే 'అధిక ధర'లో రైతులకు సరైన వాటా లభించడం లేదు. పెరుగుతున్న పట్టణ వినియోగదారుల పక్షపాతం, ఎగువ మధ్యతరగతి ఆదాయ సమూహాలు, సంపన్న వర్గాల మధ్య చెల్లించడానికి అధిక సుముఖత రైతు సంక్షేమాన్ని పణంగా పెట్టి వ్యవసాయ వస్తువులను మధ్యతరగతి (మధ్యవర్తి)కి లాభసాటిగా చేయడానికి సహాయపడుతుంది. అందుకే గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు ఎంఎస్పీతో ఎక్కువ ధర ఆధారిత రక్షణ అవసరం.తప్పుడు బడ్జెట్ వ్యూహాలు, ప్రభుత్వం ఎదుర్కొంటున్న నిశ్శబ్ద ఆర్థిక సంక్షోభం కారణంగా ఎంఎస్పీ వంటి అంశాల్లో రైతులను




ఆదుకోవడానికి మోదీ ప్రభుత్వానికి ఆసక్తి సన్నగిల్లింది. కేంద్ర బడ్జెట్లలో వ్యవసాయ ఆధారిత సబ్సిడీలకు, అవసరమైన వ్యయానికి ఆర్థిక ప్రాధాన్యత కొరవడింది. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలకు మొత్తం కేటాయింపుల్లో 2022-23లో వాస్తవ వ్యయంతో పోలిస్తే 22.3 శాతం క్షీణత, 2023-24 సవరించిన బడ్జెట్‌తో పోలిస్తే 6 శాతం క్షీణత నమోదైంది.మోడీ ప్రభుత్వం వరుసగా పదోసారి రైతు వ్యతిరేక బడ్జెట్‌ను ఆమోదించిందని ఇటీవలి మధ్యంతర కేంద్ర బడ్జెట్ తర్వాత అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) విమర్శించింది. స్వామినాథన్ చెప్పిన సీ2౦50% అంచనాల ప్రకారం కనీస మద్దతు ధరలు కల్పించాలన్న రైతుల చిరకాల డిమాండ్ సాకారమయ్యేలా కేటాయింపులు లేవని ఏఐకేఎస్ వ్యాఖ్యానించింది.2024-25లో ఎరువుల సబ్సిడీకి కేటాయింపులు 2022-23 వాస్తవ వ్యయం కంటే రూ.87,218 కోట్లు తక్కువ. ఆహార సబ్సిడీకి 2022-23లో వాస్తవ వ్యయం కంటే రూ.67,552 కోట్లు తక్కువగా కేటాయించారు. రైతులు, గ్రామీణ భారతం పట్ల ఆర్థిక ప్రాధాన్యత లేకపోవడమే కాకుండా తన ఆర్థిక విధానంలో ప్రైవేటు రంగాన్ని మోదీ ప్రభుత్వం ఎలా ప్రోత్సహిస్తుందో ఈ స్థూల ఆర్థిక గణాంకాల ద్వారా తెలుస్తుంది. రైతు సంక్షేమం, ఆర్థిక శ్రేయస్సును పణంగా పెట్టి వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ దిశగా ప్రోత్సహించే వ్యూహాన్ని అవలంభించడానికి సిద్ధంగా ఉందని స్పష్టమవుతున్నది.

# ప్రజలు వేచి చూస్తున్నది ఇందుకోసమా?

**కాంగ్రెస్‌కు తెలంగాణ ఏర్పడిన పదేండ్ల తర్వాత మొదటిసారి అధికారం లభించింది. అటువంటప్పుడు జనరంజకంగా పాలించి తమ హామీలను నెరవేర్చుతూ మరింత ప్రజాదరణ పొందాలి. మొదటి అసెంబ్లీ సమావేశాలను, తొలి బడ్జెట్ ప్రతిపాదనలను అందుకు సద్వినియోగం చేసుకోవాలి. గత ప్రభుత్వ వైఫల్యాలని తాము భావించేవి ఆ క్రమంలో ముందుకు తేవచ్చు. కానీ తమ పరిపాలన ఇంకా కుదుటపడకుండానే, ప్రజలకు ఇంకా సానుకూల అభిప్రాయం ఏర్పడక ముందే, బీఆర్ఎస్‌పై ఎన్నికల రోజుల్లో వలె దాడిని కొనసాగించడమే ప్రధానమైన అజెండా అన్నట్లు వ్యవహరించడం చూసేవారికి విచిత్రంగా తోచటమేగాక, చివరకు ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలోకి నెట్టింది. తమను ఎన్నుకున్న ప్రజలకు చెప్పేందుకు, చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి డిసెంబర్ రెండవవారం నుంచి ఈ రెండున్నర మాసాల్లో కొన్ని అవకాశాలు లభించాయి. ఇంతలోనే ఏదేదో జరిగిపోవాలని ప్రజలేమీ ఆశించడం లేదు. అది సాధ్యం కాదు కూడా. కానీ తొలి లక్షణాలు అంటూ కొన్ని ఉంటాయి. ప్రజలు ఎన్నో ఆశలతో అధికారాన్ని అప్పగించినందున ఎన్నెన్నో ఆశాభావాలతో ప్రతి అడుగును గమనిస్తుంటా రు. తాము ప్రజల కోసం చేయగలదేమిటో, అది గత ప్రభుత్వం కన్నా ఏ విధంగా మెరుగైనదో చెప్పేందుకు, ఆచరణలో చేసేందుకు ఈ తొలిదశలో కొత్త ప్రభుత్వానికి కొన్ని అవకాశాలు లభించాయి. అవి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగం, కొత్త బడ్జెట్లో చేసే ప్రతిపాదనలు, 100 రోజుల గడువులోగా అమలుకు తేగలమన్న హామీలను వీలైనంత చేసి చూపించటం, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు సంబంధించి ఈలోగా ఏవైనా పరిస్థితులు అత్యవసరంగా ముందుకు వస్తే ఆ విషయంలో తగినట్లు వ్యవహరించడం, ఇతర సమస్యలు ఉత్పన్నమైతే వాటిని పరిష్కరించుకోవడం వంటివి.**

ప్రభుత్వం ఏర్పడి కొన్నాళ్లు గడిచి అంతా షరా మామూలుగా మారిపోతే అది వేరు. అప్పుడైనా ప్రజల చైతన్యం ఈ సరికి ఎంతగా పెరిగింది, సోషల్ మీడియా ప్రభావం ఎట్లా తయారయింది అంటే అధికారంలోని వారికి విశ్రాంతి అంటూ లేని కాలం వచ్చింది. అందువల్ల ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన తొలిదశలోనైనా, అది కూడా మీరు గత ప్రభుత్వంపై వెయ్యిన్నొక్క విమర్శలు చేసి కుప్పతెప్పలుగా హామీలు ఇచ్చినప్పుడు, ప్రభుత్వపు మాటలను చేతలను మూడు కోట్ల మంది ప్రజలు ఆరుకోట్ల కండ్లతో నిరంతరం గమనిస్తుంటారు. ఈ మాట ప్రభుత్వ పెద్దలు గ్రహించలేనిది కాదు. అటువంటప్పుడు ఈ రెండున్నర నెలల కాలంలో వారి వ్యవహరణ అందుకు తగినట్లు ఉందా అనేది ప్రశ్న.ఈ రోజులలో ప్రభుత్వం కొన్ని చిన్నచిన్న పనులు చేయలేదని కాదు. కానీ సమస్య ఏమంటే అదంతా ప్రతిపక్షంపై ఎడతెగని నిరంతర విమర్శలు, ఆరోపణలు, ఆత్మరక్షణ ప్రయాసల హోరులో కొట్టుకుపోయింది. ఫలితంగా ఈ రోజున ప్రజల నుంచి వినవస్తున్న మాట, ఏమున్నది, ఏం చేస్తున్నారు?



ఒకళ్లను ఒకళ్లు తిట్టుకొనుడు తప్ప అని. ప్రభుత్వం జాగ్రత్తగా గుర్తించవలసింది ఏమంటే తిట్టుడు పని' అనేది ప్రతిపక్షం చేసినట్లయితే ప్రజలు అది వారికి మామూలే, వాళ్ల పని అది కదా అన్నట్లు తీసుకుంటారు. కానీ ప్రభుత్వ పక్షం అట్లా చేస్తే చేయవలసిన పని చేయకుండా ఇదేమిటి అంటారు. ప్రభుత్వం ప్రధాన బాధ్యత పరిపాలన, మంచి పాలన అన్నది ప్రజల అభిప్రాయం. ఆ పని చేస్తూ విమర్శలు కూడా సాగిస్తే అది వేరు. కానీ ప్రస్తుత సందర్భంలో గమనించదగినది ఏమంటే ప్రజలకు ప్రభుత్వం చేస్తున్నది ఏమిటో కనిపించడం లేదు. లేదా అరకొరగా మాత్రమే కనిపిస్తున్నది. అందుకు భిన్నంగా రకరకాల పేర్లతో రాత్రింబవళ్లు అసెంబ్లీ లోపల బయట మొత్తం మంత్రులు, పార్టీలోని ఇతర నాయకులు అయినదానికి కానిదానికి బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను విమర్శించడమే పనిగా మార్చుకున్నారు. శేషం కోపేన పూరయేత్ అన్నట్టు శేషం దూషణః పూరయేత్‌గా మారింది. ఇది ప్రజలకు నచ్చడం లేదు. ఈ మాట ప్రభుత్వం దృష్టికి వస్తున్నదీ లేనిదీ తెలియదు. అది చాలదన్నట్లు మరికొన్ని జరుగుతున్నాయి. ఎన్నికల తర్వాత నుంచి ప్రజలు అన్నింటికన్నా ముఖ్యంగా ఎదురుచూస్తున్నది హామీల అమలు కోసం. వాటి తీరు ఎట్లున్నదో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. 6 గ్యారెంటీలలోని 13 హామీలు, అధికారానికి రాగానే డిసెంబర్ 9న చేయగలమన్న రూ.2 లక్షల రైతు రుణమాఫీ కలిపి మొత్తం 14 హామీలు కాగా, అందులో అమలుకు వచ్చింది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక్కటే. ఇక బడ్జెట్ కీలకం కాగా, ఆరు హామీలకు రూ.53,196 కోట్లు అనటం మినహా ఏ హామీకి ఎంత అవసరం అనే వివరం లేదు. సదరు హామీలకు ఆ మొత్తం చాలదని, అవిగాక మేనిఫెస్టోలోని అనేక ఇతర హామీల మాటేమిటని సభ్యులు, బయట ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు వివరణ లేదు. ప్రజలు ఎదురుచూస్తున్న ఈ అతి ప్రధానమైన విషయం పరిస్థితి ఈ విధంగా ఉండటం, వందరోజుల గడువుకు ఇంకా నెలరోజులు కూడా లేకపోవడంతో ప్రజలలో ప్రభుత్వం పట్ల విశ్వాసం దెబ్బ తినటం మొదలైంది. అది ఇంకా నశించనైతే లేదు గానీ తగ్గటం మొదలైంది.ఈ స్థితిని అర్థం చేసుకొని పరిస్థితిని చక్కదిద్దుకునేందుకు బదులు ప్రభుత్వ పక్షం ఎన్నికల ప్రచార ధోరణి నుంచి ఇంకా బయటపడక శ్వేతపత్రాలు, మేడిగడ్డకు వరుస సందర్శనలు, అసెంబ్లీలో ప్రతిరోజు దూషణలు, సభలో లేని కేసీఆర్‌పై పరుషమైన భాషతో సవాళ్లు, ఎవరేది ప్రశ్నించినా, కనీసం వివరించబూనినా అరడజను మంది మంత్రులు విరుచుకుపడుతూ అజెండాతో సంబంధం లేని విషయాలు ముందుకు తేవడం ఒక నిత్యకృత్యం అయింది. ఈ పద్ధతిలో బీఆర్ఎస్‌పై ప్రజల అనుమానాలను పెంచగలమని, రాజకీయంగా లబ్ధి పొందగలమని, బహుశా అంతే ముఖ్యంగా తమ నిష్క్రియాపరత నుంచి, హామీల అమలు వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చగలమని అధికారపక్షం ఆశిస్తుండవచ్చు. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి ఆ విధంగా లేదని గ్రహించడం, తమ తీరును మార్చుకోవటం వారికే మంచిది.ఆర్థిక పరిస్థితి పైన, నీటిపారుదల పైన, ప్రాజెక్టులను కృష్ణా రివర్ బోర్డుకు అప్పగించటం పైన, మేడిగడ్డ పైన సభలో జరిగిన భీకరమైన చర్చలో హరీశ్‌రావు, కేటీఆర్, కడియం శ్రీహరి, అక్బరుద్దీన్‌ల ఆధారసహిత, పటిష్ఠ వాదనలతో చివరకు ప్రభుత్వాన్నే ఆత్మరక్షణలో పడవేయటాన్ని టీవీ చానళ్ళలో చూసిన వారంతా గమనించారు. యథాతథంగా మేడిగడ్డ ఉదంతం ప్రభుత్వానికి ఒక ఆయుధంగా ఉపయోగపడగలదే. కానీ ఆ ఇంజనీరింగ్ వైఫల్యం కేసిఆర్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేసిందన్నట్లు చూపబోవటం ప్రస్తుత ప్రభుత్వం చేసిన మొదటి వ్యూహాత్మక తప్పిదం.జరిగిన నష్టం పరిమితమైనదని, అందుకు మరమ్మతులు చేయవచ్చునని, లోగడ కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనూ ఇటువంటి ఘటనలు అనేకం జరిగాయని, మేడిగడ్డపై విచారణ జరిపి దోషులను శిక్షించవలసిందేనని, ఎటువంటి విచారణకైనా తాము సిద్ధమని, పథకాన్ని తుమ్మిడిహెట్టికి బదులు మేడిగడ్డకు మార్చేందుకు ఫలానా సహేతుకమైన కారణాలున్నాయని, ప్రాజెక్టులు బోర్డుకు అప్పగించడానికి సంబంధించిన వాస్తవాలని, అధికార పక్షం చేస్తున్న ఆరోపణలు నిజమని తేలితే తాను అసెంబ్లీకి రాజీనామా చేయడమే కాక తిరిగి సభలో అడుగు పెట్టబోనని హరీశ్‌రావు అడుగడుగునా డాక్యుమెంట్ల ఆధారంగా చేసిన సమర్థవంతమైన వాదనలు, ప్రభుత్వ వాదనలలో గల పరస్పర వైరుధ్యాలను ఆయన ఎత్తిచూపిన తీరు ప్రభుత్వాన్ని ఎంత కలవరపరిచిందో, ఆ ప్రసారాలను చూసిన ప్రజలను అంతగా అబ్బురపరిచింది. ఇటువంటి వాదసంవాదాలు బహుశా తెలుగు రాష్ట్రాల శాసనసభ చరిత్రలోనే ఎప్పుడూ లేవు.వెరసి ఫలితం ఏమంటే కాంగ్రెస్ పార్టీ ఇంత ఘనంగా గెలిచి కూడా 100 రోజులు గడవడానికి ముందే ఆ ఘనత వెలవెలబోయింది. అందుకు ఒక కారణం వివిధ హామీల అమలులో తాత్సారాలు, అస్పష్టతలు కాగా, రెండవ కారణం ఈ విధమైన సభా దృశ్యాలు కాగా, మూడవది ఇతరత్రా కనిపిస్తున్న కొన్ని విషయాలు. ఆటోలవాళ్లు తీవ్రసమస్యను ఎదుర్కొంటున్నా మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా వారికి రూ.12 వేల ఆర్థిక సహాయం ప్రకటించకపోవడం, ఇతర పరిష్కార మార్గాలు ఏవీ చెప్పకపోవడం వాటిలో ఒకటి.లక్షలాది ఆటో డ్రైవర్లను ప్రభుత్వం గాలికి వదిలివేసింది. పలువురు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా చలనం లేదు. పెన్షన్లు, రైతుబంధు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెల్లింపులో జాప్యాలు, నిరుద్యోగ భృతిపై ఉలుకుపలుకు లేకపోవడం, రైతు బీమాను అసలు ప్రస్తావించకపోవడం, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు సహాయంపై కదలిక లేని స్థితి, దళితబంధు ఆపివేత వంటివి అనేకం ఒక పెద్ద జాబితాగా తయారై ప్రజలలోని వివిధ వర్గాలకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎన్నికలలో తీవ్ర విషయంగా మారిన ఉద్యోగాలకు సంబంధించి, ఇంతవరకు తామన్నట్లు జాబ్ క్యాలెండర్ కానీ, నోటిఫికేషన్లు గానీ లేకపోగా, బీఆర్ఎస్ ప్రభుత్వమే నోటిఫై చేసి, దాదాపు చివరకు తెచ్చిన సుమారు పాతికవేల ఉద్యోగాలకు ఇప్పుడు నియామక పత్రాలు అందజేసి, అవన్నీ తామే నోటిఫై చేసి ఇచ్చినట్లు చెప్పుకోవటాన్ని గమనించనివారు ఎవరూ యువకులలో గానీ, ప్రజలలో గానీ ఉన్నట్లు లేరు. ఇవన్నీ చాలవన్నట్లు లోగడ బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ లేని వ్యవసాయానికి నీటి కొరతలు, అన్ని రంగాలకు విద్యుత్తు కొరతలు ప్రస్తుతం మొదలయ్యాయి. వాటిపై ప్రభుత్వ చర్యలు కనిపించడం లేదు.ఇటువంటివి సక్రమంగా జరిపి ప్రభుత్వం ప్రజలలో మంచిపేరు తెచ్చుకుండినట్లయితే అసెంబ్లీలో ప్రస్తావనకు వచ్చిన అం శాల విషయమై ప్రభుత్వానికి ప్రజలలో మద్దతు లభించి ఉండేదేమో. బీఆర్ఎస్‌పై విమర్శలకు ప్రజలు విలువ ఇచ్చి ఉండేవారేమో. కానీ అట్లా జరగకపోవడంతో మద్దతు రాకపోవడమే గాక, ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటున్న సూచనలు కనిపిస్తున్నాయి. కనుక ఈ రెండున్నర మాసాల కాలపు ఈ వివిధ అనుభవాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి మేల్కొలుపు కాగలవా?

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

## అలాంటివాళ్లను చూస్తే అసహ్యం

హీరో, విలన్ కొట్టుకొని కమెడీయన్‌ని చంపేసినట్టు తయారైంది పాపం త్రిష పరిస్థితి. ఇద్దరు రాజకీయనాయకుల మధ్య తలెత్తిన వివాదం అనవసరంగా త్రిష మెడకు చుట్టుకుంది. వివరాల్లోకెళ్తే.. తమిళనాడు ఏఐఏడీఎంకే పార్టీ నాయకుడు ఏవీ రాజుకీ, అన్నాడీఎంకే పార్టీ ఎమ్మెల్యే జి.వెంకటాచలానికీ మధ్య ఎందుకు వివాదం మొదలైందో తెలీదుగానీ, మీడియాతో వెంకటాచలాన్ని ఉద్దేశించి ఏవీ రాజు మాట్లాడుతూ, ఆయన్ను విమర్శిస్తూ.. మధ్యలో హీరోయిన్ త్రిష టాపిక్ తెచ్చాడు. ఆమె వ్యక్తిగత జీవితం పైన కూడా కామెట్లు చేశారు. ఈ వీడియో నెట్టింట విపరీతంగా వైరల్ అయ్యింది. దీంతో త్రిషకు చిర్రెత్తుకొచ్చింది. 'అటెన్షన్‌కోసం తాపత్రయపడే దిగజారుడు మనస్తత్వంగల వాళ్లను చూస్తే నాకు అసహ్యం. నా ఓపిక కూడా నశించింది. ఇక క్షమించను.. ఇకపై వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఎవరు మాట్లాడినా లీగల్ డిపార్ట్‌మెంట్ నుంచే సమాధానం వస్తుంది.' అంటూ తన వ్యక్తిగత సామాజిక మాధ్యమం ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్ట్ చేసింది త్రిష.





## వాస్తవాలను తెలిపే యువతరం కథ

మేఘశ్యామ్, రేఖ నిరోష జంటగా రూపొందిన చిత్రం 'వాస్తవం'. జీవన్ బండి దర్శకుడు. ఆదిత్య ముద్గల్ నిర్మాత. ఈ సినిమా టీజర్‌ని హైదరాబాద్‌లో విడుదల చేశారు. 'దర్శకుడు చెప్పిన కథ నచ్చి ఖర్చుకు వెనుకాడకుండా ఇష్టంతో ఈ సినిమా చేశాం. హీరోహీరోయిన్లు మేఘశ్యామ్, రేఖా నిరోషా చాలా బాగా నటించారు. పి.ఆర్.అందించిన సంగీతానికి మంచి స్పందన వస్తున్నది. సినిమా తప్పక విజయం సాధిస్తుందని నమ్మకంతో ఉన్నాం' అని నిర్మాత చెప్పారు. ఈ సినిమాలోని ప్రతి పాత్రా గుర్తుండిపోతుందని, నటీనటులు, సాంకేతికనిపుణులందరూ సహకరించడంవల్లే సినిమా ఇంతబాగా వచ్చిందని, సినిమా తప్పక సక్సెస్ అవుతుందని దర్శకుడు నమ్మకం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో నటించడం పట్ల హీరోహీరోయిన్లు ఆనందం వ్యక్తం చేశారు.



## వినోదాల మేళవింపుగా 'ముఖ్యగమనిక'

ప్రేమ, సస్పెన్స్, వినోదం మేళవింపుగా రూపొందిన చిత్రం 'ముఖ్యగమనిక'. విరాన్ ముత్తంశెట్టి, లావణ్య జంటగా నటించారు. వేణు మురళీధర్ దర్శకుడు. రాజశేఖర్, సాయికృష్ణ నిర్మాతలు. ఈ నెల 23న విడుదల కానున్న ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. యువహీరో విశ్వక్‌సేన్ అతిథిగా విచ్చేసి యూనిట్‌సభ్యులకు శుభాకాంక్షలు అందించారు. 'మా హీరో విరాన్ సమయపాలన గల వ్యక్తి. హీరోయిన్ లావణ్య కూడా చాలా బాగా



## ఆపరేషన్ రుద్రనేత్ర



వెన్నెల కిషోర్ హీరోగా నటించిన చిత్రం 'చారి 111'. కీర్తి కుమార్ దర్శకుడు. సంయుక్తా విశ్వనాథన్ కథానాయికగా నటిస్తున్నది. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మిస్తున్నారు. మార్చి 1న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం ఈ సినిమా థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. 'ఒక కన్ను భూగోళం..ఒక కన్ను ఆకాశం..విశ్వాన్ని వెతికేద్దాం పదా..ఓ చక మక మొదలిక..సాహసాల యాత్ర ఆగదిక..ఆపరేషన్ రుద్రనేత్ర' అంటూ ఈ సాగిన ఈ గీతాన్ని రామజోగయ్యశాస్త్రి రచించగా..'జవాన్' ఫేమ్ సంజీత భట్టాచార్య ఆలపించారు. సైమన్ కె కింగ్ స్వరపరిచారు. ఈ సినిమాలో వెన్నెల కిషోర్ సరికొత్త అవతారంలో కనిపిస్తారని, గూఢచారి పాత్రలో ఆయన పండించే వినోదం కడుపుబ్బా నవ్విస్తుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: కషిష్ గ్రోవర్, సంగీతం: సైమన్ కె కింగ్, రచన–దర్శకత్వం: టీజీ కీర్తి కుమార్.

## వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న అనుపమ

# సజావుగా పరీక్షలు జరిపేందుకు పక్కా ఏర్పాట్లు

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఈనెల 28 వ తేదీ నుండి మార్చ్ 19 వ తేదీ వరకు జరుగ నున్న ఇంటర్మీడియట్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల సన్నద్ధత పై జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీస్ అధికారులు, విద్యా శాఖాధికారులు, సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నేడు సాయంత్రం నిర్వహించారు. సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలలో మొదటి, రెండవ సంవత్సరాలకు సంబంధించి సుమారు 9,80,000 మంది విద్యార్థులు హాజరవుతున్నారని చెప్పారు. మొత్తం 1521 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఈ పరీక్షా కేంద్రాలలోనికి ఉన్నతాధికారులతో సహా ఏ ఉద్యోగి కూడా సెల్ ఫోన్ లను తీసుకెళ్లడం నిషేదించినట్టు స్పష్టం చేశారు. పరీక్షా ప్రశ్నా పత్రాలను స్ట్రాంగ్ రూమ్ లకు లేదా మూల్యాంకన కేంద్రాలకు తీసుకెళ్లేటప్పుడు పటిష్టమైన బందోబస్తు ఉండాలని తెలిపారు. ఏ విధమైన పరీక్షా పత్రాలు కూడా లీక్ అవ్వకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి పలు మార్లు హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేస్తూ, పరీక్షా పేపర్ల తరలింపుపై జిల్లా స్థాయిలో సంబంధిత పోలీస్ సూపరింటెండెంట్ లు, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా, మార్చి 18 వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 2 వతేదీ వరకు జరుగుతాయని, 5 లక్షల 8 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు 2676 కేంద్రాలలో హాజరవుతారని, ఈ పరీక్షలు కూడా పటిష్టంగా నిర్వహించాలని సి.ఎస్ స్పష్టం చేశారు. తగు పటిష్టమైన ఏర్పాట్లుతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులు తగు విధంగా అందుబాటులో ఉంచాలని సి.ఎస్. అధికారులకు సూచించారు. డీజీపీ రవీ గుప్తా మాట్లాడుతూ, ఇంటర్, ఎస్.ఎస్.సి పరీక్షలను ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద తగు ప్రాథమిక చికిత్స ఏర్పాట్లు చేసి ఆశా వర్కర్లు, ఎ.ఎన్.యం సిబ్బంది అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఏలాంటి చిన్న పొరపాట్లకు తావు లేకుండా పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు.డీజీపీ రవి గుప్తా, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బి.వెంకటేశం, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ సెక్రటరీ శృతి ఓజా, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన, అడిషనల్ డీజీ సంజయ్ జైన్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, గవర్నమెంట్ ఎగ్జామ్స్ డైరెక్టర్ కృష్ణారావు, అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# కృష్ణా, తుంగభద్ర నదులే పాలమూరు జిల్లాకు జీవనాధారం : నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్,అక్షిత న్యూస్ :**

కృష్ణా తుంగభద్ర నదులే పాలమూరు జిల్లాకు జీవనాధారం అని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 360 రోజులు నీటిని ఉపయోగించుకునేలా కేసీఆర్ పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్ తలపెట్టారు. కొడంగల్, నారాయణ పేటకు నీరు ఇవ్వడానికి పాలమూరు నుంచి రెండు కెనాల్స్ ప్రతిపాదించారు. ప్రస్తుతం పాలమూరు రంగారెడ్డిలో కేవలం 7 నుంచి 10 శాతం పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. ఆ పనులు పూర్తిచేస్తే కొడంగల్, నారాయణ పేటకు గ్రావిటీ ద్వారా నీరు అందించవచ్చు. కానీ ఆ రెండు కెనాల్స్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. కొత్తగా రూ.2,900 కోట్లతో ఆ రెండు నియోజకవర్గాల కోసం కొత్త ప్రాజెక్ట్‌కు ప్లాన్ చేసింది. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేస్తున్నారు. కానీ ప్రతిపాదిత నిధుల్లో కేవలం అరవై డెబ్బై శాతం ఖర్చు పెడితే ఓపెన్ కెనాల్‌తో నీరు ఇవ్వొచ్చు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టుతో నీరు ఇవ్వొద్దనే భేషజంతోనే సీఎం రేవంత్ మళ్లీ కొత్త



ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టారు అని నిరంజన్ రెడ్డి తెలిపారు.పాలమూరు, రంగారెడ్డి పనులు పూర్తి చేసి నీరిస్తేనే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు నిరంజన్ రెడ్డి. జూరాలపై కొత్త ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల ప్రజలపై భారం పడుతుంది. బేషజాలకు వెళ్లకుండా కెనాల్స్ పూర్తి చేస్తే తక్కువ ఖర్చుతో నీరు ఇవ్వొచ్చు. శ్రీశైలంకు వచ్చే నీటిని ఆపేసేలా కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర నదిపై బ్యారేజ్ నిర్మాణం తలపెడుతోంది. ముందు దాన్ని అడ్డుకోవడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. కర్ణాటకలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే మాట్లాడి దాన్ని అడ్డుకోవాలి అని నిరంజన్ రెడ్డి సూచించారు.జాతీయ పార్టీల పొత్తుల కోసం అర్రులు చాచటం లేదు. జాతీయ పార్టీలే ప్రాంతీయ పార్టీలతో పొత్తులు కోసం ప్రయత్నిస్తున్నాయి. పార్టీల పొత్తులు అనేవి అయా పార్టీల అధినేతలు నిర్ణయిస్తారన్నారు అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# తల్లులను దర్శించుకోవడం ఆనందంగా ఉంది....







## –జాతరలో ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలి....

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మహిమాన్విత తల్లులు శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలంలోని శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా తల్లులకు ఎత్తు బంగారం సమర్పించుకుని సమ్మక్క సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజులను దర్శించుకున్నారు. అనంతరం మీడియా టవర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటి నుండి గత పది సంవత్సరాలుగా ప్రతి జాతరలో సీఎం కేసీఆర్ తో పాటు కలిసి అమ్మవార్లను దర్శించుకునే వారిని. ఆ తల్లుల దీవెలను రాష్ట్ర ప్రజలకు ఉండాలని కోరుకున్నానని అన్నారు. జాతరకు లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారని కానీ జాతరలో సానిటేషన్, తాగునీటి సమస్య ఉందని ప్రజలు మా దృష్టికి తీసుకువస్తున్నారని ప్రభుత్వం స్పందించి జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ములుగు జెడ్పీ ఛైర్మన్ బడే నాగజ్యోతి నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పట్టణం లో 220 కె.వి సబ్ స్టేషన్ పి టి ఆర్ పేలి చెలరేగిన మంటలు.

## సంఘటన స్థలానికి చేరుకుంటున్న మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**సిద్దిపేట 21 ఫిబ్రవరి అక్షిత న్యూస్ :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో 220 కెవి సబ్ స్టేషన్ లో పీటర్ పేలి మంటలు చిల్లరేగాయి, వెంటనే స్పందించిన విద్యుత్ సిబ్బంది అధిక ప్రమాదము జరగకుండా అప్రమత్తమయ్యారు, విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు వెంటనే స్పందించి ఈ ప్రమాదం గురించి ఉపముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కారాన్ని కృషి చేయాలని మాట్లాడారు, వెంటనే సంఘటన సంఘటన స్థలానికి హుటా హుటిన బయలు దేరి సంఘటన స్థలానికి చేరుకున్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మరియు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, హరీష్ రావు,ప్రమాదం గురించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే హరీష్ రావు వెంటనే తగు చర్యలు లు తీసుకోవాలని కోరారు, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ ఫైర్ స్టేషన్ లతో మాట్లాడి మూడు ఫైర్ ఇంజన్లలను రప్పించి మంటలు ఆర్పేందుకు మంటలను అదుపు చేయడానికి ప్రయత్నాలు చేశారు, అధికారులకు పూర్తి సమీక్ష జరపాలి అని తెలియజేశారు.




# కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నీటి పన్ను నిర్ణయం సరికాదు : ఎమ్మెల్యే లాస్యనందిత

**సికింద్రాబాద్,అక్షిత న్యూస్ :**

కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ప్రజలపై నీటిపన్ను వేస్తే సహించేది లేదని కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత అన్నారు. సామాన్య ప్రజలపై భారం వేసే ఏ నిర్ణయాన్ని కూడా ఒప్పుకునేది లేదని ఆమె స్పష్టం చేశారు. బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్, రెడ్డి, పాండు యాదవ్‌లతో కలిసి నీటిపన్నుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బుధవారం బోర్డు కార్యాలయంలో సీఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివసిస్తున్న ప్రజలపై నీటి పన్ను విధించాలన్న నిర్ణయాన్ని కేంద్రప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బోరు నీటికి మీటర్లు పెట్టి పన్ను వసూలు చేయడం సరికాదన్నారు. బోర్డు పరిధిలోని ప్రజలకు ఎలాంటి పన్ను భారాలు పడకుండా కేంద్రంపై ఒత్తిడి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు సాయి కిరణ్, కిరణ్, సతీశ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైల క్షేత్రంలో వైభవంగా ముగిసిన మహాకుంభాభిషేకం







**నంద్యాల,అక్షిత న్యూస్ :**

శ్రీశైల క్షేత్రంలో మహాకుంభాభిషేక( మహోత్సవాలు వైభవంగా ముగిసాయి. ఈనెల 16న ప్రారంభమైన ఉత్సవాల చివరి రోజు బుధవారం కంచికామకోటి పీఠాధిపతులు విజయేంద్ర సరస్వతీ, శ్రీశైల జగద్గురు పీఠాధిపతులు చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య, పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతీ, కాశీ పీఠాధిపతి మల్లికార్జున విశ్వరాధ్య శివాచార్చ మహాస్వామి పాల్గొని పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానాలయంలో శివాజీగోపుర పునర్మిర్మాణం, ఉ పాలయాల పునరుద్ధరణ, శివలింగ, నందీశ్వరుల ప్రతిష్టాపన, మహాకుంభాభిషేకం నిర్వహించారు. కుంభాభిషేకం నిర్వహణ వల్ల చతుర్విధ పురుషార్థసిద్ధి, మానసిక ప్రశాంతత, అధ్యాత్మిక పరిపుష్టి, ఆయుర్వృద్ధి, కీర్తి జయం కలుగుతాయని, శారీరక, మానసిక వ్యాధులు నశిస్తాయని, సకల ఆపదలు తొలుగుతాయని పీఠాధిపతులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ , నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందారెడ్డి, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ఏపీ దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కలికాల్ వళవన్, కమిషనర్ సత్యనారాయణ, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు రెడ్డివారి చక్రపాణిరెడ్డి , సభ్యులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
గురువారం, 22 ఫిబ్రవరి 2024 పేజీలు : 8

## రేషన్ బియ్యం సకాలంలో పంపిణీ చేయాలి



వార్త 8లో

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన మాజి మంత్రి పువ్వాడ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రాజ్యసభ ఎన్నికల్లో తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వద్దిరాజు ని హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు చెప్పారు. బీఆర్ యస్ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకు రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికై పెద్దల సభకు వెళ్ళడం చాలా సంతోషంగా ఉందని వివరించారు.

## రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక చర్యలు

### డిఎస్పి రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ డివిజన్లో అక్రమ దందాలపై ఉక్కు పాదం మోపుతానని డి.ఎస్.పి.కె. రాజకుమార్ రాజు హెచ్చరించారు. నందిపాడు బైపాస్ వద్ద నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో దానిని అరికట్టేందుకు బుధవారం ఆయా శాఖ అధికారులతో సందర్శించి చర్చించారు. పలు సూచనలు సలహాలు స్వీకరించారు. అనంతరం డిఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసిన విలేకరులతో ...మిగతా 2లో



## అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

వార్త 8లో



## విద్యార్థులు వ్యసనాలకు అలవాటు పడవద్దు

వార్త 8లో



## పట్టభద్రుల ఓటు నమోదుకు గడువు పెంపు

**అర్హులు ఓటు నమోదు చేసుకోవాలి.**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.**

వార్త 2లో

## కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టు అధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్య మాట్లాడుతూ మాతృభాష పరిరక్షణ ప్రథమ కర్తవ్యమని ఈ సంవత్సరం బహుభాషా విద్యను ఆవశ్యకత లక్ష్యంగా తీసుకోవాలని ప్రపంచంలో ఉన్న 6700 భాషలలో ఉత్తమమైన తమ మా తృ భాష ద్వారా తమ భావాలను అభిప్రా యాలను వెల్లిబుచ్చుకోవాలన్నారు. మరియు వివిధ దేశాలలోని విభిన్న సంస్కృతులను జీవన విధానాలను, ఆచార వ్యవహారాలను, ఆయా దేశాల చారిత్రక సాంస్కృతిక నేపథ్యాన్ని మిగతా ప్రపంచానికి తెలియజేయడానికి భాష ఒక వారధి లాంటిదన్నారు. కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఈ.రామ్రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ టి వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒన్, టు ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎన్. కోటయ్య, జె నరేందర్రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.








## కళాశాల భవన నిర్మాణానికి తీన్మార్ మల్లన్న విరాళం

వార్త 8లో

# రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. డివిజన్లో రెండు నియోజకవర్గాలు ఉన్నాయని గంజాయి గంజాయి, పిడీఎస్ బియ్యం అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి పెట్టి అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు. ఇతర ప్రాంతాల నుండి గంజాయి రవాణా కాకుండా గట్టి చర్యలు తీసుకుంటానన్నారు. డివిజన్లో గంజాయి నివారించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్టు చెప్పారు. విద్యార్థులు నిరుద్యోగులు యువకులు గంజాయికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ప్రధానంగా గంజాయి సరఫరా కాకుండా అరికడతామని చెప్పారు. యువత చెడు అలవాటుకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి సరఫరా చేసిన సేవించిన నేరమని చట్టరిత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ శివారు ప్రాంతాలలో, నిర్మానుషమైన ప్రాంతాలలో బైపాస్ రోడ్డు వెంబడి ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. గంజాయి రహిత డివిజన్ గా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలలో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, పిడిఎస్ బియ్యం అక్రమ దందాను పూర్తిగా అరికడతామన్నారు పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసిన, అక్రమంగా రవాణా చేసిన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పిడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలను నివారిస్తామన్నారు. ప్రధానంగా నార్కెట్పల్లి అద్దంకి బైపాస్ రోడ్డు వెంట చాలా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయని వాటిని నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. నందిపాడు, రవీంద్ర నగర్, చింతపల్లి, ఈదులగూడెం చౌరస్తాల వద్ద వాహనాల స్పీడును తగ్గించేందుకు



స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని హైవే అధికారులకు సూచించినట్లు తెలిపారు. ప్రధానంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు రాత్రి వేళలో వాహనాలు నెమ్మదిగా వెళ్లే విధంగా స్టిక్కర్లు అంటించనున్నట్లు చెప్పారు. ఆయా జంక్షన్ ల వద్ద రబ్బరు పోల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాహనాల రాకపోకలకు అడ్డంకిగా మారిన డబ్బాలు, ఇతర వ్యాపార సముదాయాలు, కంపచెట్లను తొలగిస్తామన్నారు. దూరం నుంచే స్పీడ్ బ్రేకర్ ఉన్నట్లు గా గుర్తించే విధంగా రోడ్డుకిరువైపులా రెడ్ లైట్లను ఏర్పాటు చేస్తామన్నారు. జంక్షన్ల వద్ద వాహనాల స్పీడును నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. డివిజన్ వ్యాప్తంగా శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేస్తానని, ఆదర్శ డివిజన్ గా మారెందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వీరస్వామి, టూ టౌన్ సీఐ నాగార్జున ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటు నమోదుకు గడువు పెంపు.

## అర్హులు ఓటు నమోదు చేసుకోవాలి.

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎం.ఎల్.సి ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు వచ్చే మార్చి 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. బుధవారం ఎం.ఎల్.సి. ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు ఎస్.పి నాగేశ్వరరావు తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అర్హులైన పట్టభద్రులు ఇంకా మిగిలి ఉన్న వారు మార్చి 14 వరకు ఓటరుగా నమోదు కావాలని సూచించారు. అదేవిదంగా ఇప్పటివరకు జిల్లాలోని డివిజన్ల వారీగా ఇప్పటివరకు సూర్యాపేటలో 24039, కోదాడ 11167, హుజూర్ నగర్ 12085 మొత్తం 47291 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేటలో 31 కేంద్రాలు, కోదాడ 22, హుజూర్ నగర్ 18 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండి అర్హత్స్ ఉన్నవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 24 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురింప బడునని తెలిపారు. జిల్లాలో వివిధ పార్టీల అధ్యక్షులతో పరిచయ కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలుబడిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులోకి వస్తుం దని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వరరావు, బి.ఆర్.ఎస్. నుండి కరుణాకర్, బి.జె.పి. అబిద్, సి.పి.ఎం. కోటా గోపి, బి.ఎస్.పి. స్టాలిన్, వై.ఎస్.ఆర్. నుండి డి. రమేష్ , ఎన్నికల డి.టి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి నిబంధనలకు వ్యతిరేకంగా గుట్ట మాదిరిగా కంకర టిప్పర్ లారీలు.

గరిడేపల్లి అక్షిత న్యూస్

ఎక్కువ లాభాపేక్ష కోసం పరిమితికి మించి లోడుతో సూర్యాపేట జిల్లా మొదలుకొని నల్లగొండ ఖమ్మం వరంగల్ వరకు ఈ గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట పక్కన క్రషర్ మిల్లులలో కంకర రవాణా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అని ఇంతా జరుగుతున్నా ఇట్టి విషయమై స్థానిక అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఇట్టి విషయంపై పలుమార్లు పత్రికల్లో వార్తలు వస్తున్నా ఈ క్రషర్ల నుండి అధిక బరువు అధిక లోడుల కంకరతో టిప్పర్ లారిలు యాదేచ్చగా వ్యాపారం చేస్తూ ఉన్నాయని దీనిపై స్థానికంగా ఉన్న మండల అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రతి నెలా నెలా ముడుపులు ముట్టడం వల్లే ఈ అధిక బరువు లోడుతో వస్తున్న కంకర టిప్పర్ లారిలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చుట్టూ పక్కల ఉన్న సర్వారం లక్ష్మి పురం, కీతవారిగూడెం, అప్పన్నపేట, అబ్బిరెడ్డిగూడెం మొదలైన గ్రామాలలో కూడా ఈ క్రషర్ మిల్లులలో బ్లాస్టింగ్ చేయడం వల్ల ఇళ్ళు కంపిస్తున్నాయి అని ఇట్టి క్రషర్ మిల్లులలో బ్లాస్టింగ్ చేయడంతో ఇళ్ళల్లో నిద్ర పోయే వాళ్ళ మీద ఇళ్ళు కూలి పడిపోయి ఎక్కడా ప్రాణాలు కోల్పోతాయో అని భయభ్రాంతులతో ఈ క్రషర్ మిల్లుల పరిసర ప్రాంతాల ప్రజలు గుండెల్లో గుబులు రేపుతోంది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ క్రషర్ మిల్లుల బ్లాస్టింగ్ పై అధిక బరువు లోడుతో కంకర సప్లై



చేస్తున్న క్రషర్ మిల్లులపై తగిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఇట్టి విషయంపై స్థానికంగా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించడం జరుగుతుంది అని ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరుగుతుంది అని అన్నారు.

# ఇమాజిన్ హబ్'ల్యాబ్. ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రారంభం..

## విద్యా విధానములో ఒక కొత్త బెంచ్ మార్కుని సెట్ చేసింది సంస్థ..

మేడ్చల్, అక్షిత బ్యూరో :





దుండిగల్ పురపాలక పరిధి బౌరంపేట్ లో ఉన్న ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్ దాని అకడెమిక్ ఎక్సెన్స్ అందించడానికి పేరు పొందింది. ఈ స్కూల్ దాని బౌరంపేట్. క్యాంపసులో రోటీనుకి భిన్నమైన 'ఇమాజిన్ హబ్' ల్యాబ్లను ప్రారంభం చేయడానికి ముఖ్యఅతిథిగా. స్టేట్ ఆఫ్ ద ఆర్ట్ ల్యాబ్లను చీఫ్ గెస్ట్ శ్రీమతి బి. భారతి లఖ్పతీ నాయక్ ప్రభుత్వ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ డిపార్ట్మెంటులో స్పెషల్ సెక్రటరీ ఐఎఎస్ అధికారి, ఆర్ ప్రదాస్ నాయక్, చైర్మన్ ఎస్టీ విభాగం, రవి నాయక్ జోనల్ హెడ్ హైదరాబాద్ ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్, డా.కవిత నాగపాల్ వైస్ ప్రెసిడెంట్ అకడెమిక్స్ ఆర్కిడ్స్ ప్రిన్సిపాల్ తబస్సుమ్ జైదీ బౌరంపేట్ ఆర్కిడ్స్ లో ప్రారంభించారు. విద్యార్థులకు సాటిలేని అవకాశాలను అందించడానికి చేసే విశేషమైన కంట్రిబ్యూషనుకి ఈ ప్రీమియం ఫెసిలిటీలు ప్రతీకలు. విభిన్నమైన ఏరియాలు కలిగిన డిసిప్లిన్లను హాండ్స్-ఆన్ నేర్చుకోవడానికి ఎక్స్ప్లోర్ చేయడానికి ఈ అవకాశాలు దోహదము చేస్తాయి.ఆర్కిడ్స్ లంగర్ హౌస్ క్యాంపసులో కూడా ఈ ఇమాజిన్ హబ్ ల్యాబ్లు లభ్యతలో వున్నాయి. వీటిల్లో ఆస్ట్రోనామీ, రోబోటిక్స్, ఎంఎసి కోడింగ్, టింకరింగ్, డాన్స్, థియేటర్, మ్యూజిక్, నేత వీవింగ్ %డ% ముద్రణ ప్రింటింగ్ పోటరీ %డ% పెయింటింగ్ అనే ఫీచర్లు అందించబడతాయి. ఈ ఇమాజిన్ హబ్ ల్యాబ్లను హోమ్ లేన్ అనే ఇన్నోవేటివ్ ఇంటీరియర్ డిజైన్ కంపనీ తయారు చేసింది. కాంప్రిహెన్సివ్ ఎండ్-టు-ఎండ్ ఇంటీరియర్ పరిష్కారాలను అందించడానికి ఈ కంపనీ టెక్నాలజీని ఉపయోగించుకుంటోంది.డా.కవిత నాగ్పాల్ వైస్ ప్రెసిడెంట్ అకడెమిక్స్ ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్ లో అన్నారు విద్యార్థులకు ప్రాక్టికల్ ఎక్స్పెరైజుని సమకూర్చడానికి, వారికి ల్యాబ్-ఆధారిత విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడానికి దానిని అమలుపర్చడానికి ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద మేము గర్విస్తున్నాము. జాతీయ విద్యా పాలిసీ ఎన్ఇపి 2020 విజన్ జాతీయ కరికులం ఫ్రేమ్ వర్క్ ఎన్సిఎఫ్ 2023తో ఈ ఎక్సర్సైజ్ అనుసంధానములో వుంటుంది. ఈ అప్రోచ్ అనేది సంప్రదాయ లెక్చర్-ఆధారిత విద్యా బోధన కన్నా భిన్నముగా వుంటుంది. ఇది హ్యాండ్స్-ఆన్ యాక్టివిటీలు, ప్రయోగాలు, ఎక్స్ప్లోరేషన్ మీద దృష్టి సారిస్తుంది. ఇది



విద్యార్థులను భవిష్యత్తు కెరీర్ల కొరకు తయారు చేయడానికి కీలక పాత్రను పోషిస్తుంది.తబస్సుమ్ జైదీ, ప్రిన్సిపాల్ ఆఫ్ ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్ బౌరంపేట్ అన్నారు, "ఇమాజిన్ హబ్ ల్యాబ్లను ఆవిష్కరించడానికి మా విద్యార్థులకు కటింగ్-ఎడ్జ్ ఫెసిలిటీలకి యాక్సెస్ అందించడానికి మేము చాలా ఉత్సాహముగా వున్నాము. ఈ ఫెసిలిటీలు విద్యార్థులకు నేర్చుకోవాలనే పాషనుని ప్రేరేపిస్తాయి. ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క కరికులం అవధులు లేకుండా భిన్నమైన నేర్చుకునే అనుభవాలను కలగలిపి విద్యార్థులకు అందిస్తుంది. ఈ అనుభవాలలో ఎస్టిఇఎం, ఆటలు, టెక్నాలజీ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ వుంటాయి. ఈ ఇమాజిన్ హబ్ ల్యాబ్లు అనేవి ఆర్కిడ్స్ వద్ద నేర్పించే విద్యలోని కొత్త శకమును సూచిస్తాయి. మా స్కూలులో ఇన్నోవేషన్ మరియు సృజనాత్మకత అనేవి మా విద్యా ఫిలాసఫీలో ఎప్పుడూ అగ్రస్థానములో వుంటాయి. తెలిపారు....

# కళాశాల భవన నిర్మాణానికి తీన్మార్ మల్లన్న విరాళం






**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అదనపు భవన నిర్మాణానికి కళాశాల పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్టు తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) తనవంతు భాధ్యతగా రెండు లక్షల పదహారు వేల రూపాయల(రూ 2,16,000) విరాళం చెక్ రూపంలో అందించారు. బుధవారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా తీన్మార్ మల్లన్న తన భార్య మమత తో పాటు కళాశాలను సందర్శించి, కళాశాల పూర్వ విద్యార్థుల విరాళాలతో నూతనంగా నిర్మాణం చేస్తున్న పీజీ బ్లాక్ భవనానికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ అధ్యాపకులు తీన్మార్ మల్లన్న ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్, మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చాగంటి బుచ్చయ్య , వైస్ ప్రిన్సిపాల్ గాజుల రమేష్, కళాశాల పూర్వ విద్యార్థులు కడారు నర్సిరెడ్డి, కొడిమాల కృష్ణ, అయిలయ్య ,బాల్ రెడ్డి, పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో చదవాలి

## గురుకులం ప్రిన్సిపాల్ సాయిలత..

## అందోలు సాంఘిక సంక్షేమ గురుకులంలో పది విద్యార్థుల వీడ్కోలు సమావేశం



**అందోలు, అక్షిత ప్రతినిధి:**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదువులో ముందుకు వెళ్లాలని అందోలు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కే.సాయిలత అన్నారు. గురుకులాన్ని వీడుతున్న 10 వ తరగతి, సీనియర్ ఇంటర్ విద్యార్థినులకు బుధవారంవీడ్కోలు సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. ప్రతీ పేద విద్యార్థినికీ కార్పొరేట్ స్థాయి విద్య అందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గురుకులాలను నడుపుతోందన్నారు.. ఇందులో చదవడం ప్రతీ పేద విద్యార్థినికీ ఒక వరం అన్నారు. ప్రభుత్వ ఆశయాన్ని సాధించే విధంగా ప్రతి విద్యార్థి జీవితంలో స్థిరపడాలన్నారు. ఇలా స్థిర పడడానికి ఏకైక మార్గం చదువు ఒక్కటేనన్నారు.. అందుకే ఇక్కడ చదివిన స్ఫూర్తి తో ఉన్నత చదువులను కూడా చదవాలని సూచించారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో కఠిన శ్రమ, క్రమశిక్షణతో చదివితే, లక్ష్య సాధన సులభమౌతుందన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ తోపాటు, ఉపాధ్యాయినులను పాఠశాల వీడుతున్న విద్యార్థినులు ఘనంగా సన్మానించారు. కాగా, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ సాయి లతను పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ దంపతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ రత్న రాజు, వైస్ ప్రిన్సిపాళ్ళు అజ్మత్ బేగం, స్వర్ణలత, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మతసామరస్యాన్ని కాపాడాలి

## ఎంసిపీఐయు బైక్ ర్యాలీ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎంసిపీఐయు – ఆర్ఎంపిఐ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఎంసిపీఐయు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ రౌండు నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసిపీఐయు కేంద్ర కమిటీ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. మత సామ్రాజ్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు దేశంలో రోజురోజుకు పో తంత్రం కోసం పరాయి పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన భారత జాతి ఈరోజు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం భారతజాతి ప్రమాదంలో పడకుండా వామపక్ష శక్తులు లౌకిక శక్తులు పోరాడే పరిస్థితి వచ్చిందన్నారు. లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ కేంద్ర ప్రభుత్వం తప్పుడు ఆలోచనలను ప్రజలపై రుద్ది ప్రజలలో ఐకమత్యం లేకుండా చేస్తుందన్నారు కార్పొరేట్ల ప్రయోజనం కోసం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతసామ్రాస్యానికి ప్రమాదాన్ని తీసుకొచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు రైతులకు పండించిన పంటకు చట్టం చేయకుండా కార్మికులు ఎన్నో సంవత్సరాలు 8 గంటల పని దినాన్ని రద్దు చేస్తూ 12 గంటల పని దినాన్ని తీసుకొస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కార్మికుల శ్రమ దోచుకొని తక్కువ జీతాలు ఇస్తున్నారని అన్నారు భారతదేశ ప్రజలు ఆనాడు దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా బ్రిటిష్ పాలకులను గడగడ లాడించి తరిమికొట్టిన చరిత్ర భారత జాతికి ఉందన్నారు. మతోన్మాదులు మతాన్ని ముందు పెట్టుకొని ప్రజలని విడదీసి పాలించు అదే విధంగా కేంద్ర పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడే లౌకిక శక్తులను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంసిపీఐయు నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీ నాయకులు మోహన్ నాయక్ కిరణ్ భరత్ ఆశీర్వాదం వీరన్న జ్యోతి లింగమ్మ, సాలమ్మ, శీను, పవన్, ప్రశాంత్, సతీష్, హరీష్, మహేందర్, కిరణ్, శంకర్, సుజేందర్ పాల్గొన్నారు.



# పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**చేర్యాల,ఫిబ్రవరి 21 అక్షిత ప్రతినిధి:**

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని వేచరేని గ్రామంలోని ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బి నరేందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు ఎం రామచంద్ర మూర్తి పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించిన వివిధ కార్యక్రమాలను ఉద్దేశించి హెచ్ఎం మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఆంగ్లం నేర్చుకుంటున్నప్పటికీ మాతృభాష తెలుగును మరచిపోవద్దని ప్రాచీన భాష తెలుగు మన భారతదేశానికి మన తెలుగు రాష్ట్రాలకు ఎన్నెన్నో కీర్తి ప్రతిష్టలను పురస్కారాలను జాతీయ అవార్డులను అందించిన ఎందరో మహానుభావులు తెలిపిన తెలుగు భాష గొప్పతనాన్ని రేపటి తరం నిత్య జీవన విధానంలో ఉపయోగిస్తూ ప్రాణ ప్రతిష్ట చేసినప్పుడే సమాజంలో గుర్తించబడతారని అన్నారు. ఈ మాతృభాషా దినోత్సవ సందర్భంగా అర్ధశతపద్య ఆవిష్కరణ 60 తెలుగు సంవత్సరాలు తెలుగు నెలలు పద్య పఠనం కాళోజి శ్రీశ్రీ సినారే వేషధారణ చమక్కులు ఆంగ్ల పదాలు రాకుండా తెలుగు ఉపన్యాసం పాఠ్యపుస్తకం భాషా దోషాలు లేకుండా చదవడం రాయడం పోటీ అలాగే 100 ప్రశ్నలతో ఆరు గ్రూపులుగా విభజించి తెలుగు భాష గురించి ప్రశ్నావళి నీ నిర్వహించడం జరిగింది. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను హెచ్ఎం మరియు ఉపాధ్యాయ బృందం చేత అందించడం జరిగింది. అనంతరం విద్యార్థి శ్వేతను ఉపాధ్యాయులు సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేవీయన్ రెడ్డి, నరహరి,శశిరేఖ, పరమేశ్వరయ్య, బ్రహ్మారెడ్డి, పాష, హరిప్రసాదాచారి,సంతోష్, సరస్వతి పాల్గొన్నారు.

# తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నేత చోటబాబా

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అస్మతుల్లా హుస్సే ని ఖమ్మం జిల్లా మైనార్టీ నాయకులు చోటబాబా మర్యాధపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు.



# ఎంప్లాయిస్ అసోసియేషన్ భవన స్థలములో ఉద్యోగులు కట్టిన బ్యానర్ను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## - టీ.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల నాంపల్లి మండల ఎంప్లాయిస్ అసోసియేషన్ భవన స్థలములో మండలంలో అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ మరి ప్రజా సంఘాల నాయకులు అట్టి స్థలంలో సోమవారం రోజు బ్యానర్ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ బ్యానర్ను మొబైల్ షాప్ మహేష్ అని వ్యక్తి నేను ఆ స్థలంలో కొన్నానని ఆ బ్యానర్ ని తొలగిస్తానని ఉపాధ్యాయ ఉద్యోగులను దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి పాల్పడడం జరిగింది. అట్టి విషయాన్ని చండూర్ ఆర్డీవో తో జిల్లా కార్యదర్శి గేర నరసింహ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వారు వెంటనే నాంపల్లి తాసిల్దార్ కి ఫోన్ చేసి స్థలాన్ని పరిశీలించవలసిందిగా ఆదేశించారు. నాంపల్లి తాసిల్దార్ ఆర్.ఐ అటి స్థలాన్ని పరిశీలించడం జరిగింది. బుధవారం ఉద్యోగ ఉపాధ్యాయ బృందం తహసీల్దార్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాంపల్లి మండల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సిలువేరు నారాయణ కత్తి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ గతంలో 360 చదరపు గజముల స్థలమును 25 సంవత్సరాల క్రితం అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంప్లాయిస్ అసోసియేషన్ పేరుతో కొనుగోలు చేయడం జరిగిందని అట్టి స్థలమును కొంతమంది అక్రమ దారులు దురాక్రమణ చేసి కబ్జా చేయడం జరిగిందని గతంలో ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని కలెక్టర్ స్పందిస్తూ అక్రమదారులపై చర్యలు తీసుకొని ఎంప్లాయిస్ యూనియన్ వారికి న్యాయం చేస్తామని తెలిపారని వారన్నారు. అంతేకాకుండా వారం రోజుల క్రితం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి స్థలమును పరిశీలించి భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కలెక్టర్ ని కోరడం జరిగిందని ఇప్పటికైనా కబ్జాదారులు అక్రమ కట్టడాలను నిలిపివేయాలని అన్నారు. అంతే కాకుండా ఉద్యోగులు గతంలో నిర్మించిన బేస్మెంట్ ను కులగొట్టిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉద్యోగులకు రావలసిన 360 గజాల స్థలాన్ని నాంపల్లి మండలఎంప్లాయిస్ అసోసియేషన్ కు అప్పగించాలని ఉద్యోగ ఉపాధ్యాయ అదేవిధంగా మండలంలో ఉన్న అన్ని ఎంప్లాయిస్ యూనియన్ లతో కలిసి పోరాటాల ధర్నాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా భూకబ్జాదారులకు వారు హెచ్చరిక చేశారు. 1998 వ సంవత్సరంలో అప్పటి ఉద్యోగ ఉపాధ్యాయ నాయకులు అట్టి స్థలం ను కొన్న ఒరిజినల్ డాక్యుమెంట్స్ ని కూడా గ్రామపంచాయతికి అప్పచెప్పారని అప్పట్లో కొంతమంది గ్రామపంచాయతీ పాలకవర్గం వారు ఆ డాక్యుమెంట్స్ మాయం చేశారని ఇప్పటికైనా గ్రామపంచాయతీ వారు ఒరిజినల్ డాక్యుమెంట్స్ ను ఇవ్వాలని లేకుంటే వారి పైన కూడా చర్యలు తీసుకుంటారని అప్పట్లో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర కూడా సందాలు వసూలు చేసి ఆ భూమిని కొన్నట్లు విశ్రాంత ఉపాధ్యాయుడు మోర కిషన్ తెలిపారని వారు అన్నారు. ఉద్యోగులు ఆ భూమిని కొనుగోలు చేసినట్లు అక్కడ ఉన్న బేస్మెంట్ ఆధారం అని కిషన్ ఇంటి డాక్యుమెంట్ లో కూడా ఉద్యోగ ఉపాధ్యాయుల భవనం అని ఉందని ఇవన్నీ కూడా పరిశీలించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుర్పాటి సతీష్ ,నక్కపోతు గిరి, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అప్పగించిన ఎస్ఐ దామోదర్



**చేర్యాల,ఫిబ్రవరి 21 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన బూరుగు నవనీత అనే మహిళ తన మొబైల్ ఫోన్ ఈనెల14 న పోగొట్టుకొని, చేర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సిఈ ఐఆర్ టెక్నాలజీ ద్వారా సెల్ ఫోను స్వాధీనం చేసుకొని బుధవారం తిరిగి బాధితురాలు కు చేర్యాల ఎస్ ఐ దామోదర్ అప్పగించినారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ కోల్పోయిన వారు వెంటనే ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చుని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి తొందరగా పొందుతారని తెలిపారు.

# నర్మేట మండలంలో నూతన వధూవరును ఆశీర్వదించిన జనగామ ఎమ్మెల్యే పల్లె....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం రోజు జనగామ పట్టణంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్ లో నర్మెట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతకింది సురేష్ గారి అన్న కూతురు చింతకింది శ్రీనిధి సుమిత్ కుమార్ గార్ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు జనగామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్మేట మండలంలో నూతన వధూవరును ఆశీర్వదించిన జనగామ ఎమ్మెల్యే....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం రోజు జనగామ పట్టణంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్ లో నర్మెట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతకింది సురేష్ గారి అన్న కూతురు చింతకింది శ్రీనిధి సుమిత్ కుమార్ గార్ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు జనగామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బచ్చన్నపేట పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలకు ముస్తాబైన మడేలేశ్వర ఆలయం.....

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపెట మండల కేంద్రంలోని రజక సంఘం అధ్వర్యంలో వారి కుల దైవం అయిన శ్రీ మడేలేశ్వర స్వామి సితలమ్మ కళ్యాణ మహోత్సవం నేటి (బుధవారం రోజున) జాలదివసం, దాన్యదివాసం తొ ప్రారంభం కానుంది... రజక సంఘం అధ్వర్యంలో నూతన ఆలయం పూర్తి చేసిన రజకులు, నేడు విగ్రహ ఊరేగింపు అనంతరం విగ్రహ ప్రతిష్ఠ చేసి, గురు వారం రోజున హోమం, శుక్రవారం నాడు గ్రామ దేవత అయిన పోచమ్మ కు బోనాలు తీయుట, శని వారం రోజున మేడేలేశ్వర స్వామి సితాలమ్మ కళ్యాణం ఆదివారం మేకపోతుల బలి ప్రదానం



ముగింపు తో... బంధుమిత్రులు పిల్లాపాపలతో యువకులు మహిళలు వృద్ధులతో సహా అంతా కలిసి ఎంత ఉత్సాహంగా ఈ ఉత్సవాలను జరుపుకుంటారు.

# శుభకరణ్ సింగ్ ది మోదీ ప్రభుత్వం చేసిన హత్య

## -ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

కేంద్ర బలగాలు హర్యానా పోలీసులు శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న రైతులు పై దాడి చేసి శుభ కరణ్ సింగ్ (23)యువ రైతు మృతికి కారణం అవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణా రైతుసంఘం అద్యక్ష ప్రదాన కార్యదర్శి యంపల్ల పురుషోత్తం రెడ్డి స్వర్ణ సుబ్బారావులు ఓ ప్రకటనలో ఖండించారు.రాముడిని ప్రతిష్టించిన మోదీ చేతులు రైతు మరణం తో రక్తాన్ని పులుముకున్నాయని దుయ్యబట్టారు.హరియాణ లో కేంద్ర, రాష్ట్ర బలగాలు విచక్షణా రహితంగా చేసిన కాల్పులు బాష్పవాయువు ప్రయోగం తో శుభ కరణ్ సింగ్ అను యువ రైతు మరణంతో పాటు మరో ఆరుగురు రైతులకు తీవ్రగాయాలు అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడం తో పాటు రైతుపంటలకు గిట్టుబాటు ధర చట్టబద్దం చేయాలని రైతులు కోరుతున్నారన్నారు.కార్పోరేట్ శక్తులు అదానీ లాంటి వారికి లక్షల కోట్లు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం రైతుల న్యాయ మైన డిమాండ్లు పరిష్కారం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించక ముందే రైతుల డిమాండ్ల ను పరిష్కారం చేయాలని ఆయన కోరారు.పోలీస్ కాల్పులలో మరణించిన శుభకరణ్ సింగ్ కు ఆయన ఆప్ రైతు సంఘం తరపున జోహార్లు తెలిపారు.కాల్పులకు బాధ్యులైన పోలీసులు పై చర్య తీసుకోవాలని వారు కోరారు.మోదీ రైతుల పట్ల నిరంకుశ ధోరణిని విడనాడాలని కోరారు.

# తెలంగాణ దళిత బహుజన సమితి అధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ హక్కుల కోసం మాదిగల జోడో యాత్ర ప్రారంభం..



హైదరబాద్ అక్షిత ప్రతినిధి..

తెలంగాణ దళిత బహుజన సమితి అధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ హక్కుల కోసం మాదిగల జొడో యాత్రను నగరంలోని అమీర్ పేటకి చెందిన అర్జున బస్తీలో దళిత కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడమర్తి రవిచే యాత్ర కార్యక్రమమును తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘము రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య, తెలంగాణ అంబెడ్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్యలుప్రారంభించారు. మాదిగ రిజర్వేషన్ ల బిల్లు పెట్టీ అమలు చేసే వరకు బీజేపి ప్రభుత్వం , ప్రధాని మోడీ దృష్టి కి తీసుకువెళ్లి మాదిగలకు చెందవలసిన న్యాయమైన మాదిగ రిజర్వేషన్ హక్కుల సాధన లో భాగంగా ఈ మాదిగ జొడో యాత్ర తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కడతాల విజయ లక్ష్మీ, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల జయ లతో పాటు పలువురు క్రియాశీలక పాత్ర పోషిస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సభ్యులు పాల్గొన్నారు.

# గోపనపల్లి లో శ్రీ నాభిశీల బొడ్రాయి ప్రతిష్టాపన మహొత్సవంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి గ్రామంలో శ్రీ నాభిశీల బొడ్రాయి ప్రతిష్టాపన మహొత్సవంలో బుధవారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బొడ్రాయి ప్రతిష్టాపన మహొత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, గ్రమంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని,ఎలాంటి అశుభలు జరుగకుండా ఉండాలని పూర్వకాలంలో మన పెద్దలు బొడ్రాయిని ప్రతిష్టించే వాళ్ళని తెలిపారు..ఏదైనా వేరే గ్రామానికి వెళ్ళాలన్నా,వేరే గ్రామం నుండి వచ్చేవాళ్ళైనా బొడ్రాయిని పూజించే వాళ్ళని పేర్కొన్నారు.గ్రామంలోకి ఏ దృష్ట శక్తులు గ్రామంలోకి రాకుండా బొడ్రాయి కాపాడుతుందని మన పెద్దల నమ్మకం అని,మధ్యలో దీనిపై కొంత అశ్రద్ధ వహించడం వల్ల,నేటి తరానికి అవగాహనా లేకుండా పోయిందన్నారు.మళ్ళీ పూర్వపు విదంగా బొడ్రాయి ని పూజించడం జరుగుతుందని, తెలిపారు.. అమ్మవారి ఆశిర్వాదం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు,ఆలయాల అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు.ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు రఘునందన్ రెడ్డి,సురే ందర్,శేఖర్ రెడ్డి, పోచయ్య,రవీందర్ ప్రసాద్ దుబే, గంగారాం సంగా రెడ్డి, చలపతి రావు, చంద్రమౌళి, నరసింహ, గోపనపల్లి వాసులు, స్థానిక భక్తులు, మహిళలు, పిల్లలు, పాల్గొన్నారు.

# విహారయాత్ర గోవాలో బచ్చన్నపేట మండల నాయకులు ...





## విహారయాత్రలో బచ్చన్నపేట మండల మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు ...

జనగామ ,అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లోని పలు గ్రామాల సర్పంచు ల పదవి కాలం ముగియడంతో తోటి ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులతో కలిసి విహారయాత్ర చేపట్టారు. మండల కేంద్రం నుండి పలు గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు , ప్రస్తుత ఎంపీటీసీ సభ్యులు ఐకమత్యంతో గతంలో కలిసిన పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకునేందుకు కలసి విహారయాత్ర కు వెళ్లారు. బచ్చన్నపేట నుండి బయలుదేరిన నాయకులు హైదరాబాద్ ఎయిర్పోర్ట్ కు వెళ్లి అక్కడనుండి గోవా విహారయాత్రకు వెళ్లారు. గోవాలో ఎయిర్పోర్టులో దిగిన నాయకులు అక్కడి బీచ్ కు వెళ్లారు. సముద్ర అలల మధ్య స్నానాలు చేశారు. అనంతరం స్టీమర్ లోను సముద్రంలో అలలపై రెండు గంటల పాటు తిరిగి డాల్ఫిన్ పెద్ద చేపలను చూసి ఆనందించారు. మత్స్య ఖాద్యాలను , విలాసాలను చూసి ఆకర్షితులైన్నారు.అక్కడ చూడదగిన శిల్ప సంపద ను చూశారు.నాటికదంబ రాజుల నిర్మాణ శైలిని ప్రతిబింబించే ఆలయం లను , గోవాలో సెంట్రల్ అండర్ గ్రౌండ్ జైలు , పెద్ద ఎత్తులో గోవా కంట్రోల్ చేసే విధంగా చర్చి , పోర్చుగీస్ వందల ఏండ్ల నుండి ధూప దీప నైవేద్యాలతో పద్ధతి ప్రకారం జరుగుతున్న ఆలయాలను సందర్శించారు. ఈ విహారయాత్రలో మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి , ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్ , ఎంపీపీ నాగజ్యోతి కృష్ణ ంరాజు , బచ్చన్నపేట మండల మాజీ సర్పంచులు , ఎంపీటీసీ సభ్యు లు , కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ కన్వీనర్ గా కనగంటి నాగమణి

ఖమ్మం/అక్షిత బ్యూరో :



సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ కన్వీనర్ గా కనగంటి నాగమణిని నియమిస్తున్నట్లు నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఖమ్మం జిల్లాలో కనగంటి నాగమణి సఖి జాతీయ మహిళా మండలి ద్వారా 86 కుటుంబాలకు సేవ చేసే కార్యక్రమాలలో భాగస్వాములు అయ్యారని పేద వారికి సహాయం చేయడంలో కనగంటి నాగమణి ముందు ఉంటారని వారి సేవలను గుర్తించిన సఖి జాతీయ మహిళా మండలి భవిష్యత్తులో జాతీయ స్థాయిలో ముందుకు పోయే విధంగా వారి ని నేషనల్ కన్వీనర్ గా నియమించడం జరిగినదని తెలియజేశారు. ఖమ్మం జిల్లాలో రాబోయే మార్చి చివరి నాటికి 100 కుటుంబాలకు సేవ చేసే విధంగా సఖీ జాతీయ మహిళా మండలి ముందుకు పోతుందని నేషనల్ కన్వీనర్ కనగంటి నాగమణి తెలియజేశారు.ఖమ్మం జిల్లాలో ఇప్పటికే సకీజాతీయ మహిళా మండలి ద్వారా 600 మంది మహిళలు చేరారని భవిష్యత్తులో 6000 మంది దాకా చేరే అవకాశం ఉందని జాతీయ కన్వీనర్ గా ఎన్నికైన కనగంటి నాగమణి తెలియజేశారు.అదేవిధంగా మార్చి 6న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను ఘనంగా నిర్వహిస్తున్నట్లు కనగంటి నాగమణి తెలియజేశారు.

# ఎస్. ఐ విజయ్ కుమార్ ని అభినందించిన డిజిపి రవి గుప్తా





వరంగల్, అక్షిత బ్యూరో

అలిండియా పోలీస్ డ్యూటీ మీట్ లో గోల్డ్ మెడల్ సాధించ వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు చెందిన విజయ్ ను రాష్ట్ర పోలీస్ డిజిపి రవిగుప్తా ఘనంగా సత్కరించారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ లక్నోలో నిర్వహించిన అలిండియా పోలీస్ డ్యూటీ మీట్ లో పతకాలను సాధించిన పోలీసు అధికారులను హైదరాబాద్ లోని డిజిపి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలను డిజిపి ఘనంగా సత్కరించారు.

# అనాథ పిల్లలకు వృద్ధులకు సేవ చేయడం భగవంతునికి సేవ చేసినట్టు







## స్వర్ణభారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు నిర్మల

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వృద్ధులకు అనాధ పిల్లలకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు పాలడుగుల నిర్మల అన్నారు. తమ వివాహ మహోత్సవం సందర్భంగా దేశాయిపేటలోని ఇండియన్ డిసభుల్ మిషన్ చిన్నపిల్లల అనాధ శరణాలయంలో, హనుమకొండ జిల్లా ప్రశాంత్ నగర్ లో ఉన్న సహృదయ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ ఒక కుటుంబంలోనే ఉన్నటువంటి సభ్యులకు అనేక సమస్యలు తలెత్తుతుంటాయని అటువంటి ఈ పరిస్థితుల్లో అనాధ పిల్లలను వృద్ధులను చేరదీసి వారికి సేవ చేయడం ఎంతో గొప్ప విషయం అని మానసికంగా ఎంతో తృప్తినిస్తాయని ఈ రకమైన సేవలు మానవ సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా కుటుంబ వ్యవస్థ పటిష్టం కావలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అలాగే వృద్ధులను చిన్నపిల్లలను చక్కగా సన్మార్గంలో పెంచేందుకు కుటుంబాలు కృషి చేయాలని అనాధలు కాకుండా చిన్న పిల్లలను వృద్ధులను అనాధ శరణాలయాలకు వదిలేయకుండా జాగ్రత్తలు వహిస్తే రాబోవు రోజుల్లో ఉమ్మడి కుటుంబాలు మెరుగు పడి ఇపుడు జరుగుతున్న చిన్న చిన్న స్పర్ధలకే విడాకులు,వేర్పాటు వంటి సమస్యలు దూరం కావడమే కాకుండా మానవ సంబంధాలు పటిష్టం అయే రోజులు చూడవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమం లో సామజిక వేత్త డా,పాలడుగుల సురేందర్,సేవ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఐత ఉషా భాస్కర్,స్వర్ణ భారతి సొసైటీ సభ్యులు పి,నికిత,సాత్విక్ భరద్వాజ,సహృదయ వృద్ధాశ్రమం నిర్వాహకులు ఎండి,చోటు,యాకూబ్ బీ, అలాగే ఐ,డీ,ఎం .సంస్థ నిర్వాహకుడు కలకొట్ల స్వామి దాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.వివాహ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**వరంగల్ అక్షిత బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు అనిల్ యాదవ్ కు రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించడం పట్ల అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బుధవారం అఖిల భారత యాదవ మహాసభ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ జంక్షన్ లో రేవంత్ రెడ్డికి



కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఫ్రూట్ మార్కెట్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దొంగల చెన్నమల్లు యాదవ్, మహిళా కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, సంపత్ యాదవ్, సాధం సునీల్, గడల రమేష్, జనగామ జిల్లా అధ్యక్షుడు సిద్దిరాజ్ యాదవ్, దేశాయిపేట అధ్యక్షుడు మేకల సమ్మయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి అధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ అవగాహనా కార్యక్రమం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోగల జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల, కొండాపూర్ లో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య పి. వారిజారాణి తెలుగుశాఖ, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం వారు విచ్చేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె అనంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య వారిజా రాణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నీతి, నిజాయితీ, మంచి నడవడిక నేర్పేది మాతృభాష. తల్లి భాషలేనిదే మానవజాతికి వికాసం లేదు. అన్య భాషలు ఎన్ని నేర్చుకున్నప్పటికి మాతృభాషలో ప్రావీణ్యుడు కాలేనివాడు విజ్ఞాన సముపార్జన చేయలేడు. అలాంటి తల్లి భాష నేడు తల్లడిల్లుతుంది. ప్రపంచ వ్యాప్తంగా వేలకొలది మాతృభాషలు కనుమరుగయ్యే స్థితిలో ఉన్నాయంటూ యునెస్కో. హెచ్చరిస్తుంది. ఆంగ్ల భాష అనే రోడ్ రోలర్ క్రింద పడి ఇప్పటికే మాతృభాషలెన్నో నలిగి కనుమరుగై పోయాయని యునెస్కో సర్వే తేల్చింది. మాతృభాషలను పరిరక్షించుకోవడానికి యునెస్కో వారు 1999 ఫిబ్రవరి 21ని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం 'బహుభాషా విద్య అనేది తరతరాల అభ్యాసానికి మూలస్తంభం'. ప్రపంచ వ్యాప్తంగా వేల స్థానిక భాషలు ఉన్నా, కొన్ని వందల భాషలకే విద్యా వ్యవస్థలో చోటు దక్కింది. ఈ రోజునే మాతృభాషా దినోత్సవంగా ఎన్నుకోవడానికి ప్రధాన కారణం, బంగ్లాదేశ్ లో తమ మాతృభాష అయిన బెంగాలీకి గుర్తింపు ఇవ్వాలని ఉద్యమించిన మాతృభాషాభిమానుల్లో నలుగురు బలి అవ్వడం జరిగింది. వారి జ్ఞాపకార్థం యునెస్కో వారు ఫిబ్రవరి 21ని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుంది. స్వభాషలో విద్య ఉంటే స్వరాజ్యం ఎప్పుడో వచ్చేదని గాంధీజీ 1938లోనే చెప్పారు. మొదట నేర్చుకొనే మాతృభాషను ఇష్టపూర్వకంగా పటిష్టంగా నేర్చుకుంటే దాని ద్వారా ఇతర భాషలను కూడా అంత గట్టిగా నేర్చుకోగలరని మెఖంజీ వాకర్, సాదియా శీలన్,



కీసర్ ఎట్ ఆల్ లాంటి భాషా పరిశోధకులు ఎనాడో చెప్పారు అని అన్నారు. " ఆర్థిక, సాంకేతికాభివృద్ధుల కారణంగా విదేశాలలో అవకాశాలు పెరుగుతూ, విదేశాలలోని అవసరాలు మన దగ్గరకు వస్తూ ప్రస్తుతం ప్రపంచమంతా వసుదైక కుటుంబంలా తయారవుతూ ఒకే భాష, ఒకే సంస్కృతి అన్నట్టుగా మారుతుంది. ప్రపంచీకరణ వలన ప్రపంచమంతా మనకు దగ్గరవుతుండగా మన భాష మాత్రం మనకు దూరమవుతుంది. భాష- సంస్కృతులు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. కాబట్టి మారుతున్న మన సంస్కృతితో పాటు మన భాష కూడా మార్పులు చెందుతూ ఉంటుంది అని అన్నారు.

జీవితంలో పైకి ఎదగాలంటే ఇతర భాషలు నేర్చుకోక తప్పదు. ఇతర భాషలను నేర్చుకోవడంలో ఎలాంటి తప్పు లేదు. కాని వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూడటంతో పాటు మన మాతృభాషను పరిరక్షించుకోవాలి అని అన్నారు. ఇటీవల కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంలో మాతృభాషను తప్పనిసరిగా ఒక సబ్జెక్టుగా అభ్యసించే విధంగా చట్టం రూపొందించబడింది. అభివృద్ధి చెందిన దేశాలైన చైనా, జపాన్, కొరియా, జర్మనీ మొదలైన దేశాలు తమ మాతృభాషలోనే విద్యా బోధన కానీ, శాస్త్ర, సాంకేతిక మరియు అన్ని రంగాలలో మాతృభాషనే అనుసరిస్తున్నారు అని అన్నారు. వాటిని ఉదాహరణగా తీసుకుని మన దేశంలో కూడా మాతృభాషలను శాస్త్ర, సాంకేతిక రంగాలలో వినియోగంలోకి తేగలిగితే మన దేశంలోని మాతృభాషలు కూడా సజీవంగా ఉండేందుకు అవకాశం ఉంటుంద ని అన్నారు. మనలోని భావాలను ఎదుటివారికి అర్థమయ్యేలా వివరించడానికి సులభంగా ఉంటుంది. భాష సాహిత్య వారసత్వ సంపదకు ఎంతో దోహదం చేస్తుంది. కాబట్టి భాష నశించితే మన సంస్కృతి సాంప్రదాయాలతో పాటు మన ఉనికిని కూడా కోల్పోతాం. కావున మన మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిమీదా ఉంది అని తెలిపారు.



ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు శ్రీమతి కే. నాగలక్ష్మి, పుష్పలీల, ఎస్. స్వాతి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీమతి వాణి సాంబశివరావు, పాలం శ్రీను, జనార్ధన్, శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హాస్టల్లో కీచక ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రావుని సస్పెండ్ చేయాలి

### -గిరిజన సంక్షేమ హాస్టళ్లకు ప్రత్యేక ఆర్సిఓను కేటాయించాలి

### -ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్



ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం మాదిరిపురంలో ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నందు 20 మ సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో కీచక ఉపాధ్యాయుడు లక్ష్మణరావు విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి తెలుగులో మార్కులు తక్కువ వచ్చినందున మార్కుకు ఒక దెబ్బ చొప్పున చెక్క డస్టర్ తోని విచక్షణ రహితంగా విద్యార్థుల పట్ల ప్రవర్తించటాన్ని తీవ్రంగా ఖండించారు. హాస్టల్లో సందర్శిచారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన ఉపాధ్యాయులు కీచకులుగా మారి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించటం సరైనది కాదని కీచక ఉపాధ్యాయుడు లక్ష్మణ్ పై తగు క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకొని అతన్ని విధుల నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించి హాస్టలను సందర్శించి మెరుగైన వసతులు కల్పించాలని రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని అతని మీద క్రిమినల్ కేసు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. గిరిజన హాస్టల్స్ లో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గిరిజన హాస్టల్ లకు ప్రత్యేకంగా జిల్లాకు ఆర్సిఓ ను కేటాయించాలని ఉమ్మడి జిల్లా ఆర్సిఓ పర్యవేక్షణలో నడుస్తున్న సమస్యల విలయతాండంగా ఉన్నాయని తక్షణమే ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ఆర్సీఓను కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విధ్యార్ది నాయకులు. బోళ్ల నాగరాజు చెరుకుపల్లి రాజు బోడ వెంకట్ బంక చరణ్ తదితురులు పాల్గోన్నారు.

# దేశభక్తి కలిగిన సంఘం డివైఎఫ్ఐ లో సభ్యులుగా చేరుదాం

### -డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్

ఖమ్మం/అక్షిత బ్యూరో :

భారత ప్రజాతంత్ర దినోత్సవ డివైఎఫ్ఐ దేశభక్తియుతమైన సంఘమని సంఘంలో సభ్యులుగా చేరి దేశాలు రక్షించుకుందామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ యువతకు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా పిలుపులో భాగంగా స్థానిక ఖమ్మం 1టౌన్ ప్రాంతంలో డివైఎఫ్ఐ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఆనాటి స్వాతంత్ర ఉద్యమం స్ఫూర్తితో స్వతంత్ర సమరయోధుల ఆశయాలను పునికి పుచ్చుకొని పనిచేస్తున్న సంఘం డివైఎఫ్ఐ అని 1970 పంజాబ్లో లుతియాన లో నవంబర్ 1 2 3 తారీకు ఏర్పడిన సంఘం ఆనాటి నుంచి ఈనాటి వరకు యువజన ఉద్యమం కోసం అనేక త్యాగాలు చేస్తూ వచ్చిందని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. తీవ్రవాదం మతోన్మాదానికి వ్యతిరేకంగా దేశాన్ని రక్షించుకునే దానికోసం దేశాన్ని విభజించవద్దని అందరికీ విద్య అందరికీ ఉపాధి కావాలని ర్యాగింగ్ యూటిజింగ్ కు వ్యతిరేకంగా అర్హులైన వాళ్లందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని దేశంలో రాష్ట్రంలో ఇయర్ క్యారెక్టర్ ప్రకటించాలని ఇలా అనేక సమస్యల మీద పోరాటాలు చేసినట్టు ఆయన సందర్భంగా గుర్తు చేశారు. ఈ పోరాటాల్లో ఉద్యమంలో అనేకమంది నాయకులను కార్యకర్తలను కోల్పోయినట్లుగా ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. దాదాపుగా 636 మంది నాయకులు కార్యకర్తలు డివైఎఫ్ఐ కోల్పోయిందని ఆయన అన్నారు. అలాంటి దేశభక్తి కలిగిన సంఘంలో సభ్యులుగా చేరి దేశాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు చాలా పార్టీలో సంఘాలు దేశం దేశభక్తి అని మతం పేరుతో రెచ్చగొడుతున్నారని వారికి దూరంగా యూత్ కదలాలని ఆయన అన్నారు. ఈనాడు దేశభక్తి గురించి మాట్లాడుతున్న పార్టీలు సంఘాలు ఆరోజు ఎక్కడున్నాయి అని ప్రశ్నించారు. అందుకే యువత సక్రమమైన మార్గం నడిపించేందుకు పోరాడుతున్న సంఘంలో సభ్యులుగా చేరాలని,ఆ సంఘం డివైఎఫ్ఐ అని ఆయన సందర్భంగా అన్నారు. ఫిబ్రవరి 20 నుంచి మార్చి ఐదో తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా సభ్యత క్యాంపుని నిర్వహిస్తున్నట్లుగా అన్ని గ్రామ మండల కమిటీలు సభ్యత క్యాంపియన్ లో పాల్గొనని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వం క్యాంపియన్ ఖమ్మం వన్ టౌన్ లో తుమ్మలగడ్డ చర్చి కాంపౌండ్ జడ్పీ సెంటర్ బోనకల్ క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి శ్రీను ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు రావులపాటి నాగరాజు డివైఎఫ్ఐ నాయకులు షేక్ నాగులు మీరా రెహమాన్ అజ్మీర్ రమణ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# మాదాపూర్ కావూరి హిల్స్ లో మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మాదాపూర్ కావూరి హిల్స్ లో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం లో జాతీయ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొని మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి కరుణాకటాక్షాలు అందరి మీద ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని అందరూ కలిసిమెలిసిఐకమత్యంతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. బోద్దం కుటుంబ సభ్యులు కిట్టు యాదవ్ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ భ్రమరాంభికా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్, మరియు యాదవ సంఘం సభ్యులు కుటుంబ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు.

# కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించండి

### తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య

నకిరేకల్ అక్షిత ప్రాతినిది

కల్లుగీత కార్మికుల సంక్షేమానికి చొరవ చూపాలని కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు రామన్నపేట ఎక్సైజ్ సీఐ బదిలీపై వెళ్లిన నాగలత ను సన్మానించి నూతన బాధ్యతలు స్వీకరించిన బానోజీ నాయక్ కు స్వాగతం పలికారు. రామన్నపేట ఎక్సైజ్ కార్యాలయంలో కలిసి కల్లుగీత కార్మిక సమస్యలను పరిష్కరించాలని ప్రతి గ్రామంలో ఈత చెట్లను పెంచి కల్లుగీత కార్మికులు నూతన సభ్యత్వాలను ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ఎక్సిగ్రేస్ వెంటనే ఇవ్వాలని నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలను విడదీస్తూ నూతన లైసెన్సులు ఇప్పించాలని కోరారుఇట్టి కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు బావడ్లపల్లి బాలరాజు జిల్లా నాయకులుబత్తుల లక్ష్మయ్య గౌడ్ కునూరు మల్లేశ%శీ% రామన్నపేట మండల కార్యదర్శిపులిబిక్షం చౌటుప్పల్ మండల అధ్యక్షులు మారగొని అశోక్ గౌడ్ మండల నాయకులు మాల్లేగోని లక్ష్మయ్య పల్సంఅంజయ్య గౌడ మారగోని పెద్దులు గౌడ్ పల్లె సత్య%శీ% పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం సకాలంలో పంపిణీ చేయాలి

## గోదాములను పరిశీలించిన డీఎస్ఓ, డిఎం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రేషన్ కార్డు దారులకు సకాలంలో రేషన్ బియ్యం ఇవ్వాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించారు. మిర్యాలగూడ లోని బాపూజీ నగర్ లో ఉన్న బియ్యం గోదాములను సివిల్ సప్లై డిఎం నాగేశ్వరావుతో కలిసి బుధవారం ఆకస్మికంగా సందర్శించి బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లకు ఈనెల 29వ తేదీలోపు బియ్యం సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ నెల 29 నాటికి అన్ని రేషన్ దుకాణాలలో రేషన్ బియ్యం ఉండాలని సూచించారు. డీలర్లు కార్డుదారుల నుండి బియ్యం కొనుగోలు చేయవద్దని అలా చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ కార్డుదారులు డీలర్ కు బియ్యం అమ్ముకోవద్దని సూచించారు. గతంలో ప్రతినెల 5వ తేదీన రేషన్ షాపులు తెరిచి బియ్యం ఇచ్చేవారని అలా కాకుండా మార్చి నెల నుండి ఒకటో తేదీ నుండి రేషన్ షాపులు తెరిచి బియ్యం ఇవ్వాలన్నారు. డీలర్లు సమయపాలన పాటించాలని కోరారు. రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ సింగ్, గోదాం ఇన్చార్జి సుధాకర్ ఉన్నారు.

# ఈవియం కమీషనింగ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఈవియం కమీషనింగ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కొండపల్లి శ్రీరామ్ మదన్ గోపాల్‌లు తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి మాస్టర్ ట్రైనర్స్ పిఓ ఏపిఓలకు బ్యాలెట్ యూనిట్ వివి ప్యాట్ కంట్రోల్ యూనిట్‌ల అమరిక పనీతీరు



మాక్‌పోల్ పోలింగ్ సమయంలో వచ్చే సమస్యలపై అవగాహన కల్పించారు. పోలింగ్ రోజు పోలింగ్, మాక్‌పోలింగ్ సమయంలో నిర్వర్తించవలసిన విధులు నింపవలసిన పత్రాలపై వివరించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు శిక్షణకు సంబంధించి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల మాస్టర్ ట్రానర్స్ పిఓలు ఏపిఓలు తదితరుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

గత మూడు రోజులుగా గచ్చిబౌలీ డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలో ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం ఎంతో ఘనంగా ముగిసింది. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో బొడ్రాయి ప్రతిస్థాపన వేడుకలను భక్తులు, నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. చివరి రోజు అయిన బుధవారం రోజు పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం. రవికుమార్ యాదవ్ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గోపన్ పల్లి వాసులకు బొడ్రాయి పండుగ శుభాకాంక్షలను తెలుపుతూ, బొడ్రాయిని ఊరి గ్రామ రక్షకుడిగా కొలుచుకుంటాము, ఊరంతా సంతోషంగా ఉండాలని,



ఎటువంటి అరిష్టాలు, ఆటంకాలు జరగకుండా ప్రార్ధించారు.ఆ భగవంతుని దయవల్ల శుభాలు జరగాలని మీ బిడ్డగా గా ఇప్పటికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గొప్పగా ఆశీర్వదించారు రాబోవు రోజుల్లో కూడా ఇలానే మీ అందరి ఆశీర్వాదం అందించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సీనియర్ నాయకులు,గోపనపల్లి గ్రామం వాసులు,స్ధానిక భక్తులు, మహిళలు,పిల్లలు,మరియు కార్యకర్తలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యసనాలకు అలవాటు పడవద్దు

## మంచి భవిష్యత్తు కోసం లక్ష్యం పెట్టుకొని కష్టపడాలి.

## రాహుల్ హెగ్డే. ఎస్పి

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

బుధవారం మేళ్ళచెరువు పోలీసు స్టేషన్ పరిధిలో %బా×%, సిబ్బంది రేవూరు రోడ్డు నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక విద్యార్థి వద్ద కొంత గంజాయి లభించినది, అతని సమాచారం మేరకు నిఘా ఉంచి జగ్గయ్యపేటకు చెందిన బొజ్జగాని రోహిత్ అనే యువకుడిని అదుపులోకి తీసుకోవడం జరిగినదని, అతని వద్ద 120 గ్రాముల గంజాయి గుర్తించి సీజ్ చేశాము అని ఎస్పి గారు తెలిపినారు. విద్యార్థి పై, సరఫరా చేసే వ్యక్తి పై ఇరువురిపై %చీణూా% యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగినది. జిల్లాలో గంజాయి వినియోగించే వారి, అమ్మే వారి, సరఫరా చేసే వారి పూర్తి సమాచారం ఉన్నది, అందరిపై నిఘా ఉంచాం. గంజాయి సఫరా, అమ్మకం, త్రాగటం నేరం ఈ రకమైన నేరానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం, గంజాయి వల్ల యువత భవిష్యత్తును కోల్పోతున్నారు అన్నారు.గ్రామీణ యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి, చిన్న చిన్న ప్యాకెట్ లలో గ్రామాలకు గంజాయి తెచ్చి యువతకు, విద్యార్థులకు అలవాటు చేసి తర్వాత అధిక ధరలకు విక్రయిస్తారు, ఇలాంటి వారి మాయలో పడొద్దు, గంజాయి మత్తుకు బానిసలు కావద్దు. తల్లిదండ్రులు, ఉపాద్యాయులు విద్యార్థుల, మీ పిల్లల అలవాట్లను గమనించండి, వారు తప్పుదోవ పట్టకుండా చూడండి, గంజాయి నిర్మూలనలో పోలీసు వారితో సహకరించి సమాచారం అందించి, మీ పిల్లల భవిష్యత్తును కాపాడాలని అని ఎస్పి తెలిపారు గంజాయి పట్టుకున్న సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ రాము, మెల్లచేరువు %బా×% పరమేష్ ఉన్నారు.

# కళాశాల భవన నిర్మాణానికి తీన్మార్ మల్లన్న విరాళం



**యాదాద్రి భువనగిరి జిల్లా అక్షిత ప్రతినిధి**

భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహా స్వామీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అదనపు భవన నిర్మాణానికి కళాశాల పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్టు తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) తనవంతు భాద్యతగా రెండు లక్షల పదహారు వేల రూపాయల(రూ 2,16,000) విరాళం చెక్ రూపంలో అందించారు. బుధవారం శ్రీ లక్ష్మి నరసింహా స్వామీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా తీన్మార్ మల్లన్న తన భార్య మమత తో పాటు కళాశాలను సందర్శించి, కళాశాల పూర్వ విద్యార్థుల విరాళాలతో నూతనంగా నిర్మాణం చేస్తున్న పీజీ బ్లాక్ భవనానికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ అధ్యాపకులు తీన్మార్ మల్లన్నను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్, మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చాగంటి బుచ్చయ్య , వైస్ ప్రిన్సిపాల్ గాజుల రమేష్, కళాశాల పూర్వ విద్యార్థులు కడారు నర్సిరెడ్డి, కొడిమాల కృష్ణ, అయిలయ్య ,బాల్ రెడ్డి, పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

